
RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 41, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, బుధవారం - 13 - మే - 2026 , వెల రూ.5/-







## 'నీట్' పరీక్ష లీకేజీపై
# రాహుల్ గాంధీ ఆగ్రహం

**"తల్లులు నగలు అమ్ముకున్నారు.. తండ్రులు అప్పులు.."**

- నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేయల్సి రావడం పట్ల లోకసభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు.
- "వారి కలలను బీజేపీ ప్రభుత్వం అణచివేసింది. కొందరు తండ్రులు అప్పులు తీసుకున్నారు, కొందరు తల్లులు తమ నగలు అమ్ముకున్నారు, లక్షలాది మంది పిల్లలు రాత్రంతా మేల్కొని చదువుకున్నారు.



నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేయల్సి రావడం పట్ల లోకసభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. నీట్ 2026 పరీక్షను రద్దు చేసి, 22 లక్షలకు పైగా విద్యార్థుల కష్టాన్ని వృథా చేశారంటూ ఎక్స్‌లో మిగతా 2లో

★అసమర్థ పాలన, విదేశాంగ విధానంలో వైఫల్యాలు కప్పి పుచ్చుకునేందుకే 10 సూత్రాలు

★గాలి తిని, గాల్లో బతకమని చెప్పి వెళ్లారు.. కేంద్రానికి దశ దిశ లేదు..

★అనుభవ రాహిత్యం, అహంకారంతో దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు

★తమను వ్యతిరేకించే వారిని ఖతం చేయడమే బీజేపీ విధానం

★మావోయిస్టులు, ముస్లింలు, కమ్యూనిస్టులు ఈ దేశ పౌరులు కాదా?

★అధికారిక కార్యక్రమంలో ప్రధాని మాట్లాడిన దానికి రాజకీయాలతో సంబంధం లేదు

★మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణలో ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

★సచివాలయంలో ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణ అంశాలపై సమీక్షించారు.

★రాష్ట్రంలో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ఏ మేరకు జరుగుతుందనే వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

## నేను అడిగిన అంశాలకు
# మోదీ అంగీకరించారు

**ప్రజా జీవనంపై మోదీ అప్రకటిత నిషేధం**

**కలెక్టర్లపై కూడా చర్యలకు వెనుకాడబోం**

**వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్**



మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణలో ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సచివాలయంలో ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వరి కోతలు మిగతా 2లో

## ఎర్రవెల్లిలో కేసీఆర్ కీలక సమావేశం..
# పార్టీ బలోపేతంపై ఫోకస్



❄బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎర్రవెల్లి నివాసంలో కీలక సమావేశం జరిగింది.

❄పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, పార్టీ బలోపేతం వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చిస్తున్నారు.

❄ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎర్రవెల్లి నివాసంలో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, పార్టీ బలోపేతం వంటి అంశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చిస్తున్నారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో మిగతా 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమాలు చేపడతాం



⌘బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు!

⌘చట్టం తనపని తాను చేసుకుపోతుంది

⌘ఆ పోలిక రాజకీయ అపరిపక్వతే

⌘బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టబోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తేల్చిచెప్పారు.

⌘'కారు.. సారు.. పదహారు.. అంటూ ఆనాడు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసుకున్నారని, ఎంపీ ఎన్నికల్లో ప్రజలు సున్నా సీట్లు ఇచ్చారని ఆయన ఎద్దేవా చేశారు.

బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పట్టబోతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తేల్చిచెప్పారు. 'కారు.. సారు.. పదహారు.. అంటూ ఆనాడు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసుకున్నారని, ఎంపీ ఎన్నికల్లో ప్రజలు సున్నా సీట్లు ఇచ్చారని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా అహంకారం పెరిగిపోయిందని.. ఇందువల్లే, మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉన్న స్థానాలను కూడా మిగతా 2లో



**ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ప్రారంభంపై**

## మంత్రి పొంగులేటి బిగ్ అప్‌డేట్

**ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**ఆ ఇండ్లపై స్పెషల్ డ్రైవ్**

**అంగుళం అన్యాక్రాంతమైనా సహించేది లేదు**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండో విడతను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు లాంఛన ంగా ప్రారంభిస్తున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో మిగతా 2లో

## పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం
# దారుణంగా విఫలమైంది

**రేవంత్‌కు దేవుడంటే భయం లేదు.. భక్తి లేదు**

- సిద్దిపేట రూరల్ మండలం బండచెర్లపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీ ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు.
- సీఎం ఢిల్లీ చుట్టూ తిరగడం మానేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం బండచెర్లపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీ ఆర్ ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ఆకస్మికంగా సందర్శించారు. మిగతా 2లో

# పాకిస్థాన్‌లో భారీ పేలుడు, ఏడుగురి మృతి

- పాకిస్థాన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురి మృతి చెందారు.



- వాయువ్య పాకిస్థాన్‌లోని లక్కీ మార్వాట్ ప్రాంతంలోని ఓ మార్కెట్‌లో జరిగిన శక్తిమంతమైన పేలుడులో ఇద్దరు పోలీసు అధికారులతో సహా ఏడుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు

పాకిస్థాన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురి మృతి చెందారు. వాయువ్య పాకిస్థాన్‌లోని లక్కీ మార్వాట్ ప్రాంతంలోని ఓ మార్కెట్‌లో జరిగిన మిగతా 2లో



## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

▶▶తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు.

▶▶కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు.

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో సంబంధం లేదని తేల్చిచెప్పారు. మిగతా 2లో

# రైల్ రోకో కేసులో కవితకు సమన్లు..

❖బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల డిమాండ్ నేపథ్యంలో నిర్వహించిన రైల్ రోకో కార్యక్రమం కేసులో తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సమన్లు జారీ అయ్యాయి.

❖బుధవారం విచారణకు హాజరు కావాలని సికింద్రాబాద్ రైల్వే కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



❖కొంతకాలం క్రితం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కవిత ఆధ్వర్యంలో రైల్ రోకో కార్యక్రమం నిర్వహించారు. మిగతా 2లో






## బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్‌కు పదవీ గండం

యూకేలో అసలేం జరుగుతోంది. తెలియాలంటే ఈ వార్త చదవాల్సిందే.బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రస్తుతం తీవ్ర రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. అధికార లేబర్ పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్ర స్థాయికి చేరాయి. దాదాపు 80 మందికి పైగా ఎంపీలు తక్షణమే రాజీనామా చేయాలని కీర్ స్టార్మర్‌పై బహిరంగంగా డిమాండ్ చేస్తున్నారు. సీనియర్ మంత్రులతో సమావేశానికి ముందు కీర్ స్టార్మర్ పెద్ద ఎత్తున ఒత్తిడి పెరిగినట్లుగా బ్రిటిష్ మీడియా వెల్లడించింది. ఈ పరిణామాలు బ్రిటిష్ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.గత వారం జరిగిన స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. దీంతో పార్టీలో అంతర్గత అసంతృప్తి విపరీతంగా పెరిగింది. ఇటీవల సంవత్సరాల్లో లేబర్ పార్టీకి ఎదురైన అతిపెద్ద ఎన్నికల ఎదురుదెబ్బల్లో ఒకటిగా విశ్లేషకులు చెబుతున్నానారు. ఓటమికి బాధ్యత వహిస్తూ ఇప్పటికే పలువురు మంత్రుల సహాయకులు రాజీనామా చేశారు. ఇప్పుడు మరో 80 మంది ఎంపీలు కీర్ స్టార్మర్ తక్షణమే పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక మంగళవారం అత్యంత కీలక కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ముందు సహచరులతో స్టార్మర్ కీలక చర్చలు జరుపుతున్నారు. బ్రిటిష్ మీడియా కథనాల ప్రకారం సీనియర్ మంత్రులు షబానా మహమూద్, ఇవెట్ కూపర్.. ఎప్పుడు పదవి నుంచి వీడతారనే దానిపై స్పష్టంగా తెలియజేయాలని సూచించినట్లు సమాచారం.

### ఈసారి టచ్ చేస్తే అణుదాడే..? అమెరికాకు ఇరాన్ ఘాటు వార్నింగ్..!

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌పై కొత్త సైనిక చర్యలను పరిశీలిస్తున్నారనే మీడియా నివేదికల మధ్య ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. ఇరానియన్ పార్లమెంటరీ కమిషన్ ప్రతినిధి ఎబ్రహీమ్ రెజాయ్ ఎక్స్ లో ఈ మేరకు ఓ పోస్టు పెట్టారు. ఇందులో మరో దాడి జరిగితే ఇరాన్‌కు ఉన్న ఎంపికలలో 90 శాతం సంపన్న యురేనియం ఉండవచ్చని హెచ్చరించారు. పార్లమెంటులో దీన్ని సమీక్షిస్తామన్నారు.అణు ధూళిగా ట్రంప్ అభివర్ణించిన సంపన్న యురేనియం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాను ప్రారంభించిన యుద్ధానికి కీలక కారణమని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌ను అణు ఆయుధాలను అభివృద్ధి చేయడానికి అనుమతించమని ఆయన పదేపదే స్పష్టం చేశారు.ఇరాన్‌కు అణు ఆయుధం ఉండనివ్వబోమన్నారు. అమెరికా ఇరాన్ నిల్వలను నిశితంగా పరిశీలిస్తోందని, ఎవరైనా ఆ స్థలానికి సమీపిస్తే తాము తెలుసుకుంటామని, వారిని పేల్చివేస్తామని ఆయన హెచ్చరించారు.మధ్య ప్రాచ్య యుద్ధ విరమణప్రమాదంలో ఉందని ట్రంప్ నిన్న హెచ్చరించారు.ఇరాన్ నుంచి వచ్చిన తాజా ఎదురు ప్రతిపాదనను ఆయన తిరస్కరించిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. దీనిపై స్పందించిన ఇరాన్.. తన సైన్యం ఎలాంటి దాడికైనా ప్రతిస్పందించడానికి సిద్ధంగా ఉందని పేర్కొంది. ఇరాన్ ప్రత్యామ్నాయ ప్రతిపాదనలో తమ అధిక సంపన్న యురేనియంను కొంతవరకు పలుచన చేయడం, మిగిలిన భాగాన్ని తాత్కాలికంగా మూడవ దేశానికి బదిలీ చేయడం వంటి అంశాలు ఉన్నాయి.

## పాకిస్థాన్‌లో భారీ పేలుడు, ఏడుగురి మృతి

శక్తిమంతమైన పేలుడులో ఇద్దరు పోలీసు అధికారులతో సహా ఏడుగురు మరణించినట్లు అధికారులు తెలిపారు.కాగా, గత శనివారం రాత్రి.. పాకిస్తాన్‌లోని ఖైబర్ ప్రావిన్స్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 21 మంది భద్రతా సిబ్బంది మృతిచెందిన సంగతి తెలిసిందే. బన్ను జిల్లాలోని ఫతే ఖేల్ పోలీస్ పోస్ట్‌ను ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నింపిన వాహనంతో ఢీకొట్టారు. ఈ భారీ పేలుడుతో పోలీస్ పోస్ట్ భవనం నేలమట్టమైంది. మొత్తం 21 మంది జవాన్లు చనిపోయారు. బలగాల కాల్పుల్లో కొందరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారన్నారు. దాడి చేసింది తామేనని ఎవరూ ప్రకటించుకోలేదు. ఇది తెహ్రీక్--ఇ--తాలిబన్ పాకిస్తాన్ పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు.

### ఎర్రవెల్లిలో కేసీఆర్ కీలక సమావేశం.. పార్టీ బలోపేతంపై ఫోకస్

పాటు పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు టీ. హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి, డా. బండ ప్రకాష్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోష్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్? కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా కెఆర్. సురేష్ రెడ్డి, మహమూద్ అలీ, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఎర్రవెల్లిలోని నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉప నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశంలో పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణం, పార్టీ ఇంచార్జ్‌ల నియామకం, పార్టీ బలోపేతం సహా తదితర ముఖ్య విషయాలపై సమావేశంలో చర్చించనున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమాలు చేపడతాం

కోల్పోయిందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ఉద్యమాలు చేపడతామన్నారు. బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా, ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెసంటే ముస్లింలని... ముస్లింలంటే కాంగ్రెసని సీఎం రేవంత్ గతంలో చేసిన ప్రకటనను రాంచందర్‌రావు గుర్తుచేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌గా మారుతోందని ప్రధాని మోదీ కూడా వ్యాఖ్యానించారని ఆయన చెప్పారు. ‘బెంగాల్, అసోం, కేరళల్లో కాంగ్రెస్ పార్టీ ముస్లింలకే ఎక్కువ టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుందన్నారు. ప్రధాని మోదీ పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున తరలివచ్చారని, ఎన్నికలు లేని సమయంలో కూడా ఇంతటి జనసంద్రం కనిపించడం తెలంగాణలో బీజేపీపై పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమని రాంచందర్‌రావు చెప్పారు. మోదీ నాయకత్వం తెలంగాణలో కొత్త రాజకీయ దిశను తీసుకురాబోతోందని, రాబోయే రోజుల్లో బీజేపీ తెలంగాణలో బలమైన ప్రత్యామ్నాయంగా అవతరించబోతుందని ధీమా వ్యక్తం చేశారు.బండి భగీరథ్‌పై నమోదైన కేసుపై రాంచందర్‌రావు స్పందిస్తూ, అది బండి సంజయ్ కుటుంబానికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఆ ఘటనతో పార్టీకి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ‘బండి సంజయ్ మా నాయకుడు. మా మంత్రి.. ఆయనకు దీనితో సంబంధం లేదు... ఒకవేళ ఆయన కుటుంబసభ్యుల పాత్ర ఉంటే ఉంటే అది పోలీసులు దర్యాప్తు చేస్తారు.. కుటుంబంలో జరిగిన సంఘటన.. అది లీగల్ అంశం.. చట్టం తనపని తాను చేసుకుపోతుంది..’ అని రాంచందర్‌రావు వివరించారు.ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని మన్మోహన్ సర్కార్‌తో పోల్చడమంటే రాజకీయ అపరిపక్వతేనని బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి.సుభాష్ స్పష్టం చేశారు. గుజరాత్ అభివృద్ధి చెందడానికి కారణం కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వమేనని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం, అర్థరహితమన్నారు. కలిసి పనిచేయండి అని మోదీ చేసిన వ్యాఖ్య రాజకీయ వ్యంగ్యం కాదని, కేంద్రంతో సమన్వయంతో పనిచ్ఛస రాష్ట్రాలే వేగంగా అభివృద్ధి చెందుతాయని సుభాష్ చెప్పారు.

## రైల్ రోకో కేసులో కవితకు సమన్లు..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల డిమాండ్ నేపథ్యంలో నిర్వహించిన రైల్ రోకో కార్యక్రమం కేసులో తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు సమన్లు జారీ అయ్యాయి. బుధవారం విచారణకు హాజరు కావాలని సికింద్రాబాద్ రైల్వే కోర్టు ఆదేశాలు జారీ చేసింది.కొంతకాలం క్రితం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కవిత ఆధ్వర్యంలో రైల్ రోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే రవాణాకు అంతరాయం కలిగిందని రైల్వే ఏఎస్ఐ రవీంద్రబాబు ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. రైల్ రోకోతో నిజామాబాద్--హైదరాబాద్ రూట్‌లో అంతరాయం ఏర్పడింది. రేపు ఉదయం 10:30కి విచారణకు హాజరు కావాలని సికింద్రాబాద్ రైల్వే కోర్టు ఆదేశించింది. దేవగిరి ఎక్స్‌ప్రెస్‌తో పాటు గూడ్స్ రైలు నిలిపివేతపై రైల్వే యాక్ట్ 147 ఌ 74(ఖ) సెక్షన్ల కింద కవితపై న్యాయస్థానం కేసు నమోదు చేసింది.

కవితతో పాటు 12 మంది నేతలపై కేసులు..

ఈ కేసులో కవితతో పాటు మరో 12 మంది బీఆర్ఎస్ నాయకులపై కూడా కేసులు నమోదయ్యాయి. రైల్వేచట్టాల ఉల్లంఘన, ప్రజా రవాణాకు ఆటంకం కలిగించడం వంటి ఆరోపణలపై కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

కవిత హాజరుపై ఉత్కంఠ..

ఈ కేసు విచారణలో భాగంగా రేపు(బుధవారం) సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు కవిత, బీఆర్ఎస్ నేతలు హాజరవుతారా లేదా అనేది ఉత్కంఠగా మారింది. ఈ కేసులో తదుపరి విచారణ సందర్భంగా కోర్టు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

రాజకీయంగా ప్రాధాన్యం..

బీసీ రిజర్వేషన్ల అంశం తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన నేపథ్యంలో ఈ కేసు ప్రాధాన్యం సంతరించుకుంది. బీఆర్ఎస్ నేతలు బీసీల హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తామని చెబుతున్నాయి.

### మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు: మహేశ్ గౌడ్

మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు.పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని అన్నారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని అన్నారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు.‘నారీ శక్తి’ అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని ప్రశ్నించారు. మైనర్ బాలిక కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, కాంగ్రెస్ బాధితురాలికి అండగా నిలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## నేను అడిగిన అంశాలకు మోదీ అంగీకరించారు

ముమ్మరంగా సాగుతున్న నేపథ్యంలో, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ఏ మేరకు జరుగుతుందనే వివరాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదన్నారు. ముఖ్యంగా అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పర్యవేక్షించాలని సూచించారు.

క్రిమినల్ కేసులకు వెనుకాడొద్దు..

కొనుగోలు చేసిన ధాన్యాన్ని 24 గంటల్లోగా గోడౌన్లకు తరలించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌కు ఒప్పందం ప్రకారం సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని స్పష్టం చేశారు. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు పెట్టేందుకు కూడా వెనకాడొద్దని అధికారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని రవాణా శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు తక్షణ చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాలని అన్నారు. ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై కూడా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం వెనకాడదని తెలిపారు. గోడౌన్ల సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్ని బట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

రైతులకు ఏ ఇబ్బంది కలగొద్దు..

అదేవిధంగా ధాన్యం నిల్వ చేసేందుకు రైతుబజార్లు, ఫంక్షన్ హాళ్లను సేకరించి, ధాన్యాన్ని అక్కడికి తరలించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వీలును బట్టి అక్కడి నుండి గోడౌన్లకు తరలించేలా ప్రణాళికలు ఉండాలన్నారు. మొక్కజొన్న సాగు ఎక్కువగా ఉన్న జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని ఆదేశించారు. అవసరమైన చోట పోలీసుల సాయం తీసుకుని ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని, కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్ రామకృష్ణా రావుకు నివేదిక పంపాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ప్రధాని మోదీ తన అసమర్థ పాలన, విదేశాంగ విధానంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజల జీవనంపై అప్రకటిత నిషేధం ప్రకటించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ‘బంగారం కొనొద్దు.. వెకేషన్‌కు వెళ్లొద్దు.. నూనె తినడం తగ్గించాలంటూ ప్రధాని ప్రజలకు పిలుపునివ్వడం బాధ్యతా రాహిత్యం. మోదీ ప్రభుత్వ వైఫల్యం, అసమర్థ విధానాలే ఇందుకు కారణం. విదే శాంగ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైంది. అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేసి, వారి సూచనలు సలహాలు తీసు కోకుండా ఏకపక్ష నిర్ణయాలు సరికాదు. దేశంలో సంక్షోభం తలెత్తే అంశాలపై రాహుల్‌గాంధీ ఆరు నెలల నుంచే చెబుతున్నా అంతా సవ్యంగా ఉందంటూ చెప్పుకొచ్చారు. కేంద్రానికి ఓ స్పష్టమైన విధానం లేదు. దశ, దిశ లేదు. అనుభవ రాహిత్యం, అహంకారంతో దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు. గాలి తిని, గాల్లో బతకమని చెప్పి మోదీ వెళ్లిపోయారు. పశ్చిమాసియా యుద్ధంలో మనమేమీ ప్రత్యక్షంగా పాల్గొనడం లేదు..’ అంటూ సీఎం విమర్శించారు. సోమవారం తన నివాసంలో ఆయన మీడియాతో సుదీర్ఘంగా చిట్‌చాట్ చేశారు. ‘బీజేపీ విధానాలను వ్యతిరేకించే వారిని ఖతం చేయడమే ఆ పార్టీ విధానం. ముస్లింలు, మావోయిస్టులు, కమ్యూనిస్టులు ఈ దేశ పౌరులు కారా? వారికి తమ సిద్ధాంతాలను చెప్పుకునే స్వేచ్ఛ లేదా? మావోయిస్టులను చంపడమే బీజేపీ ప్రభుత్వం ఎజెండాగా పెట్టుకుంది. మేము ప్రాణాలు తీయడానికి వ్యతిరేకం. మా సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వాళ్లను కూడా ఒప్పించి జనజీవన స్రవంతిలోకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తాం. మనుషుల ప్రాణాలకు మా ప్రభుత్వం విలువ ఇస్తుంది. దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన పార్టీ మాది. మనషులను చంపడం పరిష్కారం కాదు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు అత్యధికంగా తెలంగాణలోనే లొంగిపోయారు. 818 మంది మావోయిస్టులు రాష్ట్రంలో సరెండర్ అయ్యారు. వందలాది ఆధునాతన ఆయుధాలను అప్పగించారు. అందుకోసం మేం ప్రత్యేక చొరవ తీసుకున్నాం. లొంగిపోయిన వారికి రక్షణ, వైద్యం, ఆర్థికపరమైన సాయం ప్రభుత్వం అందిస్తుంది. మావోయిస్టుల విధానాలనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది. భూ పంపిణీ, ఉపాధి హామీ పథకాల అమలుతో వారి ఉద్యమాలు తగ్గాయి. గణపతి కూడా జనజీవన స్రవంతిలో కలవాలి. ప్రధానమంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసులను అభినందించకపోగా విమర్శించడం దురదృష్టకరం. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని మేం అన్నాం. చివరకు మావోయిస్టులు మా లైన్‌కు వచ్చారు. ముస్లింలను వేరే చేసి చూపించడం మంచిది కాదు. కలిసి ఉండాలని ప్రధాని మాట్లాడాలి కానీ విడగొట్టాలని మాట్లాడం దురదృష్టకరం. బీజేపీ బ్రిటిష్ జనతా పార్టీ.. విభజించు, పాలించు అన్నదే వాళ్ల సిద్ధాంతం..’ అని ముఖ్యమంత్రి ధ్వజమెత్తారు. ‘ఆదివారం అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా నేను అడిగిన అంశాలకు ప్రధాని అంగీకరించారు. అందులో ఎలాంటి రాజకీయాలు లేవు. మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్‌కు సాయం చేసిన విధంగానే తెలంగాణకు కూడా మీరు సహకరించాలని కోరా. అందుకు ప్రధాని స్పందిస్తూ.. ‘నీవొక్కడివే చేస్తే అనుకున్న లక్ష్యాలను (3 ట్రిలియన్ ఎకానమీ) సాధించలేవు. నీ కలలు నిజం అవ్వాలంటే మాతో కలిసి వస్తే.. అది సాధ్యం అవుతుంది’ అనే విధంగా అన్నారు. అయితే ఆయన మాటలను ఎవరికి తోచిన విధంగా వారు అర్థం చేసుకుంటున్నారు. నేను బీజేపీని ఓడించే ముఖ్యమంత్రి అయ్యా. నన్ను కాదు..రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకెళ్తానని మోదీ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ సమన్వయంపై మేం చర్చించాం.. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాల్సిందే..అది హక్కు. వాటిని సాధించుకుంటాం. కేంద్రంతో సత్సంబంధాలు లేకుండా నిధులు అడగకుండా ఉంటే రాష్ట్రం ఏ విధంగా ముందుకెళ్తుంది? కానీ కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లభించడం లేదు. కొన్ని అంశాల్లో సహకరిస్తున్నా.. మంత్రులను కలిసి ఎన్నిసార్లు అడిగినా అనుమతులు రావడం లేదు. రాష్ట్రాల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రధాని కార్యాలయంలో సింగిల్‌విండో ఏర్పాటు చేయాలి..’ అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. ‘చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గాల పునర్విభజన, జమిలి ఎన్నికలకు ఎలాంటి అడ్డంకి లేదు. నియోజకవర్గాల పెంపునకు సంబంధించి కేంద్రం అనుసరించే విధానంపైనే ప్రతిపక్ష పార్టీలన్నింటికీ అభ్యంతరాలు ఉన్నాయి. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు, నియోజకవర్గాల పెంపునకు ముడిపెట్టడంతోనే బిల్లు వీగిపోయింది. 50 శాతం సీట్ల పెంపునకు ఎలాంటి ఫార్ములా లేదు.

## విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటం

కేంద్రం చెలగాటమాడింది. పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం చేతకాని ఎన్డీఏ ప్రభుత్వ వైఫల్యం వల్లే మరోసారి పేపర్ లీకైంది. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైంది. జాతీయ అర్హత పరీక్ష నిర్వహణలో వరుసగా వెలుగుచూస్తున్న ఈ అసమర్థత విద్యార్థుల పట్ల శాపంగా మారింది. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ కావడం వ్యవస్థలో ఉన్న దారుణమైన లోపాలను బయటపెట్టింది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది నీట్ పరీక్ష రాసిన దాదాపు 23 లక్షల మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను కేంద్ర సర్కారు తీవ్ర మానసిక క్షోభకు గురిచేసింది.ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించాలి. దీని వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలి. అలాగే సాధ్యమైనంత త్వరగా మళ్లీ నీట్ పరీక్షను అత్యంత పకడ్బందీగా నిర్వహించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలి. నీట్ పేపర్ లీకేజీకి పూర్తి బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలి’ అని కేటీఆర్ డిమాండ్ చేశారు.నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేసిన విషయం తెలిసిందే. మే 3వ తేదీన నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేసినట్లు ప్రకటించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ..నీట్ పరీక్షకు చెందిన కొత్త తేదీలను త్వరలో వెల్లడించనున్నట్లు పేర్కొన్నది. ఈ నేపథ్యంలో నీట్ ప్రశ్నాపత్రం లీక్ కారణంగా మొత్తం పరీక్షనే రద్దు చేయాల్సింతగా పరిస్థితి దిగజారినందుకు కేంద్రప్రభుత్వం సిగ్గుపడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్‌లో ట్వీట్ చేశారురాత్రిపగలు అవిశ్రాంతంగా చదువుకున్న లెక్కలేనంత మంది విద్యార్థుల జీవితాలతో కేంద్రప్రభుత్వం చెలగాటమాడిందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. పరీక్షలను సురక్షితంగా నిర్వహించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమవడం వల్ల జరిగిన మరో ప్రశ్నాపత్రం లీక్ ఇదన్నారు. 2024 నీట్ ప్రశ్నాపత్రం లీక్ నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే ఈ ఘటన పునరావృతమైందని కేటీఆర్ పేర్కొన్నారు.ప్రశ్నాపత్రం లీకేజీని కేంద్రప్రభుత్వం చాలా సీరియస్‌గా పరిగణించి తక్షణమే అత్యున్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దీనికి వెనకాల ఎంత పెద్ద వ్యక్తుల హస్తముందనేది విషయం కాదు.. వారందరినీ పట్టుకోవాల్సిన అవసరముంది. వారిని కఠినంగా శిక్షించి ప్రజల ముందు పెట్టాలన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వీలైనంత త్వరగా నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని.. నైతిక బాధ్యత వహిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారుకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వివాదంపై స్పందిస్తూ ఆయన ఎక్స్ వేదికగా బీజేపీ మరియు కాంగ్రెస్ పార్టీల తీరును ఎండగడుతూ అత్యంత వ్యంగ్యంగా ట్వీట్ చేశారుగతంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బేటీ పడావో, బేటీ బచావో (ఆడపిల్లలను చదివించండి, ఆడపిల్లలను రక్షించండి) నినాదాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు దానికి పూర్తి విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పుడు ఆ నినాదం కాస్తా బేటా భగావో, బేటా బచావో (కొడుకును పంపించివేయి, కొడుకును రక్షించు) అన్న చందంగా మారిపోయిందని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఎద్దేవా చేశారు. మైనర్ బాలికపై అఘాయిత్యం జరిగిన కేసులో నిందితుడిని రక్షించేందుకు అటు బీజేపీ, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పరస్పరం సహకరించుకుంటున్నాయని కేటీఆర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చాడు. నారా లోకేశ్ ప్రకటించారు. ఈ టౌన్‌షిప్ కేవలం రాష్ట్రానికే కాకుండా యావత్ భారతదేశానికే ఒక మోడల్‌గా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖతో జరిగిన జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ (జేఐఎస్‌సీ) సమావేశంలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. సింగపూర్ మద్దతుతో అమరావతి ఆర్థిక ప్రాంతాన్ని అత్యుత్తమంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## ‘నీట్’ పరీక్ష లీకేజీపై రాహుల్ గాంధీ ఆగ్రహం

ఆయన ఓ పోస్ట్ చేశారు.“వారి కలలను బీజేపీ ప్రభుత్వం అణచివేసింది. కొందరు తండ్రులు అప్పులు తీసుకున్నారు, కొందరు తల్లులు తమ నగలు అమ్ముకున్నారు, లక్షలాది మంది పిల్లలు రాత్రంతా మేల్కొని చదువుకున్నారు. దానికి ప్రతిఫలంగా, వారికి పేపర్ లీకులతో షాక్ ఇచ్చారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యారంగంలో వ్యవస్థీకృత అవినీతి నెలకొంది. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదు.. ఇది యువత భవిష్యత్తుకు వ్యతిరేకంగా జరిగిన నేరం. ప్రతిసారి పేపర్ మాఫియా నిర్దాక్షిణ్యంగా తప్పించుకుంటోంది. నిజాయితీగల విద్యార్థులు శిక్షను అనుభవిస్తున్నారు. ఇప్పుడు, లక్షలాది మంది విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థిక భారం, అనిశ్చితిని భరించాలి. ఒకరి తల రాతను వారి కష్టంతో కాకుండా డబ్బు, పలుకుబడితో నిర్ణయిస్తే ఇక చదువుకు అర్థం ఏముంటుంది? ప్రధానమంత్రి అమృత్ కాలం దేశానికి విష కాలంగా మారింది” అని విమర్శించారు.కాగా, మే 3న నిర్వహించిన నీట్-యూజీ 2026 పరీక్షను కేంద్రం రద్దు చేసింది. ప్రశ్నపత్రం లీక్, పరీక్షలో అక్రమాల ఆరోపణల మధ్య ఈ నిర్ణయం తీసుకుంది. ఈ వైద్య ప్రవేశ పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని ప్రకటించింది. ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిపేందుకు సీబీఐకు ఈ కేసును అప్పగించింది.ఓ ప్రకటనలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ తెలిపిన వివరాల ప్రకారం.. కేంద్ర సంస్థల నుంచి సమాచారాన్ని పరిశీలించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారు. వ్యవస్థలో పారదర్శకతను కొనసాగించేందుకు భారత ప్రభుత్వం ఆమోదంతో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నీట్ (యూజీ) 2026 పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించింది. సీబీఐకి పూర్తి సహకారం అందిస్తామని ఎన్‌టీఏ చెప్పింది. విచారణకు అవసరమైన పత్రాలు, రికార్డులు అందజేస్తుందని తెలిపింది.దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర అండర్‌గ్రాడ్యుయేట్ వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏకైక ప్రవేశ పరీక్ష నీట్-యూజీ. దీన్ని మే 3న పెన్ అండ్ పేపర్ విధానంలో నిర్వహించారు. భారత్‌లోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో 5,400కు పైగా కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు.(నీట్-యూజీ) 2026 ప్రశ్నాపత్రం లీకైనట్లు వస్తున్న వార్తలపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను అవినీతిమయం చేసిందని, దీనివల్ల లక్షలాది మంది విద్యా ర్థుల కష్టార్జితం వృధా అయిందని ఆయన ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా మండిపడ్డారు.నీట్ పరీక్ష రద్దు కావడంపై రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థుల వెనుక ఉన్న తల్లిదండ్రుల కష్టాన్ని ప్రస్తావించారు. “పిల్లల చదువుల కోసం ఎంతోమంది తండ్రులు అప్పులు చేశారు.

## పంట కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైంది

ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి సమస్యలను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సీఎం ఢిల్లీ చుట్టూ తిరగడం మానేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మక్కజొన్న , సన్‌ఫ్లవర్, శనగలు విక్రయించిన రైతులకు ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా చెల్లింపులు జరగకపోవడం దారుణమన్నారు.వరి ధాన్యం తరలించడానికి లారీల కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వం రైస్ మిల్లర్లతో మాట్లాడి ధాన్యం త్వరగా దిగుమతి జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించడం మానేసి, ప్రశ్నించిన వారిపై తిరిగి దాడి చేయడం, కేసులు పెట్టడం వంటి చర్యలకు పాల్పడుతోంది అన్నారు. రైతులు తమ పంటను అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్దే నెల రోజులుగా పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.మార్చి 22న సిద్దిపేట సభలో సీఎం రేవంత్ రెడ్డి 45 రోజుల్లో రైతు బంధు నిధులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నేటికి 52 రోజులు గడుస్తున్న రైతులకు రైతు బంధు నిధులు అందలేదన్నారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో మొక్కజొన్న రైతులు గన్నీ సంచుల కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ప్రజల సమస్యల పట్ల కనీస పట్టింపు లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా నిద్ర వీడి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని హరీష్ రావు హితవు పలికారు. అంతకు ముందు చింతమడక గ్రామంలో శ్రీ మహంకాళి అమ్మవారి విగ్రహ పునర్ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుల్లూరు గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ చింతగుట్ట గరుడ ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డికి గుడులు, బడులంటే లెక్కే లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో గుడులు, బడుల విధ్వంసం జరుగుతోందని ఆరోపించారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లో ఇటీవల కూల్చివేసిన కాకతీయుల కాలం నాటి చారిత్రక శివాలయాన్ని బీఆర్ఎస్ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి సోమవారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ.. “భగవంతుడంటే భక్తి అయినా ఉండాలి. భయమైనా ఉండాలి. రేవంత్‌రెడ్డికి ఆ రెండూ లేవు” అని అన్నారు. “హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చారు. ఇప్పుడు దేవాలయాలను కూడా వదలడం లేదు. కేసీఆర్ ఆలయాలు కడితే.. రేవంత్‌కు కూల్చుడే తప్ప కట్టడం తెలియదు” అని హరీశ్‌రావు ఆరోపించారు. ఇందులో సీఎం ప్రమేయం లేకపోతే దేవాలయాన్ని కూల్చినవారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని హరషరావు ప్రశ్నించారు.

## ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ప్రారంభంపై మంత్రి పొంగులేటి బిగ్ అప్‌డేట్

సీఎం ఎ.రేవంత్ రెడ్డి సూచన మేరకు జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో సెకండ్ ఫేజ్ ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా మంగళవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదని అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని ఒ

యూనిట్?గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్ధిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిథిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు.2 బిహెచ్‌కె ఇండ్లకు లబ్ధిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్ధిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్ధిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పీడీలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెన్ఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశించారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్?సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని, స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# 12 వారాల ఉపాధి హామీ కూలీల డబ్బులు చెల్లించని బిజెపి ప్రభుత్వం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు పి అంజయ్య.

కరువు కాలంలో కూలీల పొట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) మే 12:యాచారం మండలంలోని కుర్మిద్ద గ్రామంలో ఉపాధికూలీల పని ప్రదేశానికి పోయి వారి సమస్యలు అడిగి తెలుసుకొని మాట్లాడు తున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య 12 వారల నుండి కూలీలు పని చేస్తున్న ఇప్పటికి డబ్బులు రాకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కనీస అవసరాలు కూడా తిరడం లేదు అని మాతో కూలీలు వాపోయారు ఫోటో విధానం వలన తీవ్ర మైన ఇబ్బందులు వస్తున్నవి ఫోటో అఫ్ లోడ్ కాక పోవడం వలన ఎర్రటి ఎండలో కండ్లు గుంజంగా నిలబడ వసలసి వస్తుంది కొంత మందికి ఫోటో ఆఫ్ లోడ్ కాక పోవడం వలన ఏమి పని లేక ఇంటికాడ ఉండ వలసి వస్తుంది అని కూలీలు ఆవేదన చెందుతున్నారు భయంకరమైన ఎండలో పని చేసిన కనీసం నిడలేదు నీళ్లు ఓవరెస్ ప్యాకెట్లు అందుబాట్లో లేవు ఇలాగైతే వడదెబ్బ తాగిలి ప్రమాదం వచ్చే పరిస్థితి వుంది బిజెపి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా తీసివేయడం కోసమే చట్టంలో అనేకా మార్పులు చేసి పేదవాడి నోట్లో మట్టి కొడుతుంది మహాత్మా గాంధీ పేరుతో వున్నా ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి జి రామ్ జి చట్టంగా మారుస్తున్నారు గాంధీ పేరుతో వున్నా చట్టాన్ని కొనసాగించి . నూతనంగా తెచ్చిన జి రామ్ జి చట్టాన్ని రాద్దుచేయాలి చట్టానికి 2. లక్షల 50 వేలకోట్లు బడ్జెట్ పెంచాలి పెండంగ్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి ఫోటో దింపే విధానం రద్దు చేయాలి పే స్లిప్పులు ఇవ్వాలి కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలి కూలీలందరికి పని కల్పించాలి రోజుకూలీ 800రూపాయలు ఇవ్వాలి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలి ఈ కార్యక్రమం లో 8వ వార్డు నంబర్ ఎం సురేష్ గోవర్ధన్ మల్లయ్య కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశాలకు హాజరైన రాంరెడ్డి గోపాల రెడ్డి



ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ :::కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో వడ్డే బోయిన రాజేష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ అండ్ రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఇంటి లబ్ధిదారుడికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంత ఇంటి కల నెరవేరిందని ఇందిరమ్మ ఇల్లు



మంజూరు అయిన ప్రతి లబ్ధిదారులు ఎంతో నాణ్యతతో నిర్మించుకుంటున్నారని , ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, గ్రామాలలో ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ గృహాలు మంజూరు అవుతాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతులక్ష్మయ్య, సర్పంచ్ కిన్నెర సుజాత, నాగయ్య, ఉప సర్పంచ్ గోపి , పల్లెర్ల నరసింహారావు, పల్లెర్ల ప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ, హౌసింగ్ ఏఈ బేబీ, నాయకులు చామంతుల విశ్వనాథం, గొప్ప రమేష్, లావుడియా వినోద్, గుండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణకు ఆకుల గాంధీ ఘన నివాళులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం ఖానాపురం హవేలీ వాస్తవ్యులు మూలగుండ్ల సత్యనారాయణ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందారు. సమాచారం తెలిసిన వెంటనే మున్నూరుకాపు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ దివంగత సత్యనారాయణ నివాసానికి చేరుకుని ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. సత్యనారాయణ మృతి పట్ల గాంధీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుమారులు శ్రీధర్,నవీన్, కూతురు ఆమని -బావ నర్సింహారావులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాంధీ, కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, సీనియర్ జర్నలిస్టు విజేత, మున్నూరు కాపు నాయకులు ఆకుల సురేష్ తదితరులు దివంగత సత్యనారాయణ కోడళ్లు రాధిక,రజిని,మనవళ్లు జయగుణ,ఎర్ర రంజిత్,భాస్కర్,పణి కుమార్, సత్యనారాయణ, సైదులుతో పాటు ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తాటిపాముల దివ్యమూర్తి కి సన్మానం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగ రానికి చెందిన తాటిపాముల దివ్య మూర్తి ని ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. భద్రాద్రి కొత్తగూడెం లో సింగరేణి లో మెడికల్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించి 2008 రిటైర్ మెంట్ అన్నారు కాని ఆయనలో ఉన్న ప్రతిభ ఆధారంగా 1990 నుంచే రచయిత గా ప్రస్థానం ప్రారంభించారు. 2024లో వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ 2025 లో లండన్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్, మహానంది ఉగాది పురస్కారం 2026 మే 3వ తేదీన ప్రపంచ నవ్వుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతీ ఆడిటోరియంలో అన్నందో బ్రహ్మ అవార్డు బాబూమోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ లైన్ గణపతి సెంటర్ నిమ్మతోట ప్రాంత వాసులు అభినందించి సత్కరించారు.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

--- కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి

--- స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి

--- ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి

--- మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి







ఖమ్మం, నేటి శుభోదయ ::: మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఖమ్మం ఐడీఓసీ నుండి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని



సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించు కునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎం లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు 3 వేల 873 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, ౖతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 2 లక్షల 22 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 2 లక్షల 78 వేల టన్నుల మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు చేరినట్లు తెలిపారు. గత వారం రోజుల్లోనే లక్షా యాభై వేల టన్నుల అదనపు నిల్వ సామర్థ్యాన్ని సృష్టించి కొనుగోళ్లు వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ చందన్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, ఆర్డీఓ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత వ్యక్తిత్వం గల మహా నాయకుడు తుమ్మల - తుమ్మల తో జర్నలిస్టుల అనుబంధం మరువలేనిది



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాను విశేషంగా అభివృద్ధి చేసిన మహోన్నత వ్యక్తిత్వం గల మహా నాయకుడు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని, ఆయనతో జర్నలిస్టుల అనుబంధం మరువలేనిదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ స్పష్టం చేశారు. 1984 నుంచి ఖమ్మం జిల్లా కేంద్రంలో పనిచేసిన జర్నలిస్టులందరికీ తుమ్మల నాగేశ్వరరావు సుపరిచితులని, ఆయనకు జర్నలిస్టుల పట్ల ఎంతో గౌరవభావం ఉండేదని తెలిపారు. 1985 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్టీ రామారావు సత్తుపల్లి వచ్చి ప్రజాసేవ చేయాలనే సంకల్పం గల విద్యావంతుడైన యువకుడిని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేశానని, ప్రజలు తప్పనిసరిగా గెలిపించాలని కోరుతూ తుమ్మల నాగేశ్వరరావును నియోజవర్గ ప్రజలకు పరిచయం చేశారని, ఆ సన్నివేశం ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. అప్పటి నుంచి ఆయన తనకు బాగా తెలుసునని ఆ మధుర జ్ఞాపకాలను సూర్యనారాయణ నెమరువేసుకున్నారు. ప్రజాసేవయే పరమావధిగా రాజకీయాలలో ప్రవేశించి, ఉన్నత శిఖరాలను అధిరోహించి, ప్రజల సంక్షేమానికి, జిల్లా అభివృద్ధికి పథకాలను,కార్యక్రమాలను చేపట్టిన తుమ్మల అభినందనీయుడని ప్రశంసించారు. 1986 నుంచి నేటి వరకు నాలుగు సార్లు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలను స్వీకరించి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టి ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేశారని ఆయన కొనియాడారు. నిజాయితీకి ప్రతిరూపంగా తుమ్మల ప్రజలలో పేరు పొందారని, అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో నాలుగు దశాబ్దాల పాటు ప్రజలకు విశేష సేవలు అందించారని, ఎన్నో విజయాలను సాధించిన ఆయన రాజకీయ ప్రస్థానం అందరికీ స్ఫూర్తిదాయకమని స్పష్టం చేశారు. గతంలో ఖమ్మం జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతంలో గల గుండాల మండలాన్ని అభివృద్ధి చేసిన ఘనత తుమ్మలకే దక్కుతుందని తెలిపారు. ఖమ్మంలో జర్నలిస్టుగా పనిచేసిన కాలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్నో కార్యక్రమాలకు, సమావేశాలకు తాను హాజరయ్యానని, ఆ రోజులు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. జర్నలిస్టుగా తనకు ఆయనంటే ఎంతో గౌరవం అని, మానవత్వం తొణికిసలాడే హృదయం ఉన్న సహృదయుడు తుమ్మల అని కొనియాడారు. కాలగమనంలో నాలుగు దశాబ్దాలు గడిచిపోయినా అప్పట్లో ఖమ్మంలో నాగేశ్వరరావు చెరగని ముద్ర వేశారని అది నేటికీ స్ఫూర్తినిస్తోందని తెలియజేశారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిష్కళంక ప్రజానాయకుడైన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో ప్రజలకు విశేషంగా సేవ చేయుటకు ఆయనకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యములను ప్రసాదించాలని దేవున్ని ప్రార్థిస్తున్నానని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ తెలిపారు.

## బండి భగీరథ్‌ను అరెస్టు చేసి వెంటనే రిమాండ్ చేయాలి -- బండి సంజయ్ మంత్రి పదవి నుంచి తొలగించాలి




వికారాబాద్ మే 12 నేటి శుభోదయ వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద భారత విద్యార్థి ఫెడరేషన్, ప్రజాస్వామ్య యువజన సమాఖ్య, మహిళా సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బండి భగీరథ్‌పై నమోదైన కేసులో వెంటనే అరెస్టు చేసి రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు మాట్లాడుతూ మైనర్ బాలికపై లైంగిక దాడి ఆరోపణలు ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అధికార ప్రభావంతో కేసును మసకబార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చట్టాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నవారి కుటుంబంలోనే చట్ట ఉల్లంఘనలు జరిగితే సమాజానికి తప్పు సందేశం వెళ్తుందని అన్నారు. తన కుమారుడిపై తీవ్రమైన కేసు నమోదు అయిన నేపథ్యంలో బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగడం నైతికంగా సరైంది కాదని, వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాధిత బాలిక కుటుంబానికి రక్షణ కల్పించి సమగ్ర విచారణ జరపాలని కోరారు. గతంలో కూడా భగీరథ్‌పై ర్యాగింగ్ మరియు మాదకద్రవ్యాల వినియోగంపై ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి బెదిరింపులు వస్తున్నాయని చెప్పి వెంటనే భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చర్యలు తీసుకోకపోతే ఉన్నత స్థాయి కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు దీపక్, గోపాల్, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరయంజాల్‌లో అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి

పంచామృత అభిషేకం.. వడమాల పూజలతో భక్తుల సందడి

శామీర్‌పేట్, మే 12:శామీర్‌పేట్ మండలం దేవరయంజాల్‌లోని సుమారు 250 సంవత్సరాల చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాచీన అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రాంతంలో ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రంగా పేరుగాంచిన ఈ ఆలయానికి హనుమాన్ జయంతి సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారిని





దర్శించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాన్ని పండ్లు, ఫలహారాలు, అరటి చెట్లతో ప్రత్యేకంగా అలంకరించగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో చేరుకుని స్వామివారికి పంచామృత అభిషేకం, వడమాల పూజ, అష్టోత్తర పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అర్చనలు, మహా హారతులు నిర్వహించారు. హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం హనుమాన్ సేవ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. "జై శ్రీరామ్" నినాదాలతో దేవరయంజాల్ గ్రామం మొత్తం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. స్థానికుల విశ్వాసం ప్రకారం పెండ్లి కాని యువతులు ఈ ఆలయంలో స్వామివారిని నిష్ఠగా పూజిస్తే కల్యాణ యోగం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తుంటారు. దీంతో పరిసర ప్రాంతాల నుంచి కూడా యువతులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఈ. శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందన్నారు. గ్రామ యువత, హనుమాన్ యూత్ సభ్యులు ఉత్సవాల విజయవంతానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు ఎడంబోయిన శ్రీనివాస్, జూపల్లి శ్రీనివాస్, అల్లాడి కృష్ణారెడ్డి, పీఆర్‌సీ రెడ్డి, అనిరుద్, టీంకు గౌడ్, దుసరి మహేష్ గౌడ్, పట్నం నర్సింహారెడ్డి, కౌడె వెంకటేష్, బి. నగేష్ గౌడ్, మన్నె పురుషోత్తంరెడ్డి, బి. బాలింగ్ గౌడ్, ఎస్. సురేష్, సముద్రాల సురేష్ సేవలందించారు. ప్రత్యేక పూజల్లో మాజీ కౌన్సిలర్లు పి. నర్సింహారావు గౌడ్, యాదమ నర్సింహా గౌడ్, రామాలయ ఆలయ మాజీ చైర్మన్లు పన్నాల సుధాకర్ రెడ్డి, పెండెం లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్ రెడ్డి, మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రటరీ విశాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. 12ఎస్ ఎమ్ పి టి 1 దేవరయంజాలలో అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ నిర్వాహకులు తదితరులు 12ఎస్ ఎమ్ పి టి 2 దేవర యంజాల లోని అభయ ఆంజనేయ స్వామి ఆలయం

## పేకాట వ్యసనం యువతను పెడదోవ పట్టిస్తోంది



వికారాబాద్ మే 12 నేటి శుభోదయ:గ్రామాలు, పట్టణాల్లో పేకాట ఆటలు విస్తరిస్తూ యువత జీవితాలను దెబ్బతీస్తున్నాయి. నిత్యం వందల నుంచి వేల రూపాయల వరకు జూదంలో కోల్పోతూ అనేక మంది యువకులు మద్యం, పేకాటకు బానిసలుగా మారుతున్నారు. ఈ పరిస్థితి సమాజంలో హింసాత్మక ఘటనలు పెరగడానికి దారితీస్తోంది.ఎండ వేడి నుంచి తప్పించుకునే పేరుతో చెరువు గట్లు, అటవీ ప్రాంతాలు, చెట్ల కింద పేకాట కేంద్రాలు ఏర్పడి రోజంతా “కాయ్ రాజా కాయ్” అంటూ ఆటలు సాగుతున్నాయి. కొన్ని గ్రామాల్లో ప్రభావం ఉన్న వ్యక్తులే యువతను ప్రోత్సహిస్తూ ఈ చెడు అలవాటును పెంపొందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. త్వరగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఈ ఆటల్లో పాల్గొనే యువకులు క్రమంగా అప్పుల్లో కూరుకుపోతున్నారు.పేకాట ప్రభావంతో కుటుంబాల్లో కలహాలు పెరుగుతున్నాయి. కుటుంబ ఆర్థిక స్థితి దెబ్బతిని, కొందరు చోరీలు మరియు మత్తు పదార్థాల అక్రమ వ్యాపారాల వైపు మళ్లుతున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోంది.పోలీసులు అప్పుడప్పుడు దాడులు నిర్వహించి పేకాట కేంద్రాలను మూసివేస్తున్నప్పటికీ ఈ కార్యకలాపాలు పూర్తిగా ఆగడం లేదని స్థానికులు చెబుతున్నారు. పేకాట వ్యసనాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసులు కలిసి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.యువత భవిష్యత్తు దృష్ట్యా కుటుంబ సభ్యులు కూడా పిల్లలపై నిఘా ఉంచి సరైన మార్గంలో నడిపించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. పేకాట స్థావరాలపై కఠిన చర్యలు తీసుకుని యువతను ఈ వ్యసనం నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**భక్తిశ్రద్ధలతో అమ్మవారి కల్యాణ మహోత్సవం**

**కుకునూర్ పల్లిలో గత ఇరవై రోజులుగా వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ**



కుకునూర్ పల్లి, 12 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా కుకునూర్ పల్లి గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. గత మంగళవారం ప్రారంభమైన ఈ వేడుకలతో



గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. వార్షికోత్సవాల్లో భాగంగా వారం రోజులుగా ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ - జమదగ్ని మహర్షిల కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. ఈ వేడుకను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణం అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షుడు భూరమైన నర్సింలు గౌడ్, సర్పంచ్ మల్లం కనుకవ్వ ఐలయ్య, మాజీ సర్పంచ్ జయంతి నరేందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరి సహకారంతో వార్షికోత్సవ వేడుకలు దిగ్విజయంగా జరిగాయని తెలిపారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు. గత ఇరవై రోజులుగా కుకునూర్ పల్లి గ్రామంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కురుమల కులదైవం శ్రీ బీరప్ప కామరతి దేవతల కల్యాణం, అలాగే బొడ్రాయి పండగ, ఇలా వరుస పండగలతో గ్రామం కోలాహలంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు పాల శేఖర్ గౌడ్, కోశాధికారి శివలింగ ప్రభాకర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు పాల సంతోష్ గౌడ్, మాందాల మహేష్ గౌడ్, సాదిపల్లి రాజు గౌడ్, కుకునూర్ పల్లి గౌడ సంఘం సభ్యులు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బేతోలులో హనుమాన్ జయంతి వేడుకల్లో ముస్లిం భక్తుడి ప్రత్యేక ప్రార్థనలు



మహబూబాబాద్, మే 12 (నేటి శుభోదయ) :మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు బేతోలులో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భారతీయ సంప్రదాయంలో పవిత్ర పర్వదినంగా భావించే ఈ సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముస్లిం భక్తుడు షేక్ ఖాదర్ బాబా పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామ ప్రజలతో కలిసి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ, ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, అందరూ ఆరోగ్యంగా జీవించాలని, భక్తుల సకల కోరికలు నెరవేరాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సోలార్ విలేజ్ గా రఘునాథపాలెంను అభివృద్ధి చేయాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**--- కమ్యూనిటీ భవనాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలి**

**--- సెన్సస్--2027 సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి**

**--- తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలి**

**--- రఘునాథపాలెం గ్రామంలో సోలార్ మోడల్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.రఘునాథపాలెం గ్రామంలో అమలవు తున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో “సోలార్ విలేజ్”గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు,



ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై తప్పుడు ఆరోపణలు సరికాదు ఉపేందర్ వీరిశెట్టి



మహబూబాబాద్, మే 12 (నేటి శుభోదయ) : సోషల్ మీడియాలో జర్నలిస్టులపై నిరాధార ఆరోపణలు చేయడం, వారిని మానసికంగా వేధించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని సామాజిక, రాజకీయ విశ్లేషకులు ఉపేందర్ వీరిశెట్టి అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ ఎంతో ముఖ్యమని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల గొంతు నొక్కే ప్రయత్నాలు అప్రజాస్వామిక చర్యలని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా నిజాలను ప్రజలకు చేరవేస్తున్న జర్నలిస్టు మిత్రులపై తప్పుడు ప్రచారాలు చేయడం, భయభ్రాంతులకు గురిచేయడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను అణచివేయడం కాకుండా గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. నిజాయితీగా వార్తలను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్న మీడియా మిత్రులకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఉపేందర్ వీరిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## ఆదర్శ గ్రామం దిశగా బందారం 99 రోజుల ప్రగతి ప్రణాళికలో కళాకారుల చైతన్యం

**బందారం గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి**

**గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి**

**గ్రామ సర్పంచ్ గంగాధర్**




కొండపాక, 12 మే 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : కొండపాక మండలం బందారం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ సర్పంచ్ గంగాధర్ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ హైమవతి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి డీపీఆర్ఓ బిజ్జూరి రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం గ్రామంలో ‘99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ప్రదర్శించిన ఆటపాటలు గ్రామస్థులను ఎంతగానో ఆలోచింపజేశాయి. ముఖ్యంగా సమాజానికి పెను సవాలుగా మారిన డ్రగ్స్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, వేసవిలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను కళా ప్రదర్శనల ద్వారా వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలు ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ సాంస్కృతిక సారధి సిద్దిపేట జిల్లా టీమ్ సభ్యులు పిల్లిట్ల శ్యామ్ సుందర్, సనువాల కనకయ్య, గెంటే హరిప్రసాద్, తండ బిక్షపతి, పిన్నింటి రత్నం, పన్నీరు శ్రీనివాస్, ఎల్ల సిద్దులు, రాచపల్లి శైలజ తమ ప్రదర్శనలతో ప్రజలను ఆకట్టుకున్నారు.

## : అనంతసాగర్ గ్రామంలో కుల వివక్షత గోడలు బద్దలు

దళితుల ఆలయ ప్రవేశం



జగదేవ్ పూర్ 12 మే 2026 : నేటి శుభోదయ+“”మనుషులంతా ఒక్కటే కుల వివక్ష చూపడం రాజ్యాంగ విరుద్ధం” అని జగదేవ్‌పూర్ తహసిల్దార్ నిర్మల స్పష్టం చేశారు. మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న కుల వివక్ష ఘటనపై స్పందించిన ఆమె, సోమవారం దళితులతో కలిసి ఆలయ ప్రవేశం చేయించారు. గత ఐదు రోజుల క్రితం గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ బోనాల ఉత్సవాల్లో



దళితుల పట్ల వివక్ష చూపారు. దళితుల బోనాలను గుడి చుట్టూ తిరగనివ్వకుండా కొందరు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ విషయం తెలుసుకున్న తహసిల్దార్ నిర్మల గ్రామాన్ని సందర్శించారు. ముందుగా ఎస్సీ కాలనీకి వెళ్లి బాధితులతో మాట్లాడి వారికి భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అన్ని కులాల వారితో సమావేశమై కౌన్సెలింగ్ నిర్వహించారు. సమానత్వం పాటించాల్సిన ఆవశ్యకతను వివరించారు.అనంతరం దళితులను ర్యాలీగా తీసుకువెళ్లి దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. స్వయంగా తహసిల్దార్ దగ్గరుండి ఆలయ ప్రవేశం చేయించడంతో గ్రామంలో సామరస్యపూర్వక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం అందరూ సమానమేనని, కులం పేరుతో వివక్ష చూపిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సత్యనారాయణ, జి.పి.ఓ శివకుమార్, అనంతసాగర్ సర్పంచ్ క్యాసారం కుమార్, తిమ్మాపూర్ సర్పంచ్ పోసాన్ పల్లి రాజు, మాజీ సర్పంచ్ దండు మల్లేశం, గ్రామ కార్యదర్శి విక్రమ్ మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి:

-అర్బన్ డి సి సి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ డిమాండ్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ :దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై నిజామాబాద్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ స్పందించారు.మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు.నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ,సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు.నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు.దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.విద్యార్థుల భవిష్యత్తు,సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు.నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు.రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు.విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బొబ్బిలి రామకృష్ణ డిమాండ్ చేశారు.

## సత్తుపల్లిలో మళ్లీ అక్రమ మట్టి తవ్వకాలు ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?



సత్తుపల్లి, నేటి శుభోదయ ::: గత కొద్ది రోజుల క్రితం సత్తుపల్లి ప్రాంతంలో జరిగిన నిర్లక్ష్యపూరిత అక్రమ మట్టి తవ్వకాల కారణంగా ఇద్దరు అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన చోటుచేసుకుంది . ఆ సంఘటన ఇంకా ప్రజల మనసుల్లో చెరగని గాయంగా ఉంది. ఆ కుటుంబాల



కన్నీళ్లు ఇంకా ఆరలేదు. బాధ ఇంకా తగ్గలేదు. కానీ అధికార యంత్రాంగం మాత్రం ఏమాత్రం పాఠం నేర్చుకోలేదు.ఇప్పటికే ప్రాణనష్టం జరిగినా, మళ్లీ అదే అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతుండటం అత్యంత దారుణం, అమానుషం. ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా కొందరి అక్రమ సంపాదన కోసం భూమిని తవ్వేస్తూ, గ్రామాల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నారు.ఈ అక్రమ తవ్వకాలు ఎవరికి తెలియకుండా జరుగుతున్నాయా..?అధికారుల కనుసన్నల్లోనే ఈ మట్టి మాఫియా రెచ్చిపోతుందా..?ప్రభుత్వానికి ప్రజల ప్రాణాల కంటే అక్రమ డబ్బులే ముఖ్యమా..?ఇంకెంతమంది అమాయకులు బలైపోతే ప్రభుత్వం స్పందిస్తుంది..? అనే అనుమానం కలగమానదు. సత్తుపల్లి పరిధిలో జరుగుతున్న అన్ని అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు. అక్రమ తవ్వకాలకు సహకరిస్తున్న మట్టి మాఫియా, సంబంధిత కాంట్రాక్టర్లు, బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయక పోవడం శోచనీయం. గతంలో చిన్నారుల మరణాలకు కారణమైన వారిపై వేగంగా విచారణ పూర్తి చేసి కఠిన శిక్షలు విధించాలని సత్తుపల్లి వాసులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదకరంగా మారిన తవ్వకాల గుంతలను వెంటనే పూడ్చివేసి ప్రజల భద్రతను కల్పించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అక్రమ మాఫియాపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకుని బాధ్యత వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ప్రజల ప్రాణాల కంటే పెద్దది ఏదీ కాదు.సత్తుపల్లి ప్రజల భద్రత కోసం అవసరమైతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. అక్రమ మట్టి తవ్వకాలను తక్షణమే ఆపాలని, ప్రాణాలను కాపాడాలని,మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అయిల్ కల్పన, వెంకటేష్ గౌడ్ దంపతులు (రాగి అంబలి)పంపిణి

-వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

-మానవసేవ యే మాధవసేవ అంటు అయిల్ కల్పన, వెంకటేష్ గౌడ్ దంపతులు,పెళ్లిరోజు సందర్భంగా,(రాగి అంబలి)పంపిణి




నేటిశుభోదయ:తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర అయిల్ కల్పన, వెంకటేష్ గౌడ్ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా(రాగి అంబలి)అరటి పండ్లు పంపిణి,చేసిన వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాఘవేందర్ గౌడ్, శ్రీశైలం గౌడ్, సాయి కుమార్ గౌడ్,విజయ్ యాదవ్,భాస్కర్,స్వామి,సాధక్ ఆలీ,రవి, రాఘవేంద్రర్, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మించుకునేవారు గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకోవాలి : సర్పంచ్ ఎర్రం సిలెండర్ లింగం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ :మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఎర్రం లింగం గ్రామంలో అందుబాటులో ఉన్న అందరి మేస్త్రీలతో సమావేశం నిర్వహించడం



జరిగింది.ఈ సమావేశంలో సర్పంచ్ కొన్ని సూచనలు చేయడం జరిగింది.గ్రామంలో ఇల్లు నిర్మించుకునేవారు ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీ పర్మిషన్ తీసుకోవాలని సూచించడం జరిగింది.ప్రతి ఒక్కరూ సెట్ బాక్ తప్పనిసరిగా విడిచిపెట్టి ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు.ఇల్లు నిర్మించుకునే వారు మొదటి మెట్టును డ్రైనేజీ పైన మాత్రమే ఉంచాలి,లేనిచో మెట్లను తొలగించడం జరుగుతుంది.గ్రామంలో రోడ్లు ఇరుకుగా 20ఫీట్స్ ఉన్నందువల్ల తప్పనిసరిగా ఈ నియమ నిబంధనలను పాటించాలని సర్పంచ్ మేస్త్రీలకు తెలియజేయడం జరిగింది.

## నగర మేయర్ ని కలిసిన వాకర్స్ సభ్యులు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ :నిజామాబాద్ వినాయక్ నగర్ లో గల తెలంగాణ అమర వీరుల పార్క్ వాకర్స్ సభ్యులు నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణిరమేష్ ని మంగళవారం కలిసి శాలువ,పూలబొకేతో సన్మానించి మర్యాద పూర్వకంగా కలిసి పార్క్ లో గల సమస్యల గురించి వివరించినట్లు వాకర్స్ సబ్యులు తెలిపార్.దీనికి స్పందించిన మేయర్ త్వరలోనే నేను పార్క్ ను సందర్శించి అన్ని సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తా అని తెలిపారు.వారికి వాకర్స్ తరపున వినోద్ కుమార్,న్యవానంది పురుషోత్తం,రాజేందర్,రమేష్,శ్రీనివాస్ గౌడ్ లు ధన్యవాదాలు తెలపడం జరిగింది.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



ఖమ్మం , నేటి శుభోదయ ::: “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాతల అవగాహన కార్యక్రమం”ను కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే), వైరా ఆధ్వర్యంలో, వ్యవసాయ శాఖ, ఖమ్మం జిల్లా సహకారంతో సింగరేణి మండలం అప్పాయిగూడెంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం కృషి విజ్ఞాన కేంద్రం (కేవికే), వైరా ఉద్యాన శాస్త్రవేత్త చైతన్య రైతులకు అవగాహన కల్పించారు. పంట మార్పిడి, అధిక యూరియా వాడకం, వానాకాలం లో చేయవలసిన పనులు, రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, పంటల నిర్వహణ, దిగుబడి పెంపు మార్గాలు, నూతన పరిశోధనలపై శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, రైతు సోదరులు, వ్యవసాయ విస్తరణాధికారులు పాల్గొన్నారు.

## ఏటీసీలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



. మే 14 నుంచి

జూన్ 8 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు

. పదో తరగతి ఉత్తీర్ణులకు

ప్రవేశాల అవకాశం

. ప్రభుత్వ ఐటీఐ కళాశాల

ప్రిన్సిపల్ బి.ఓంకార్

మహబూబాబాద్, మే 12 (నేటి శుభోదయ) : తెలంగాణ ఉపాధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వ ఐటీఐ/ఏటీసీలలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ బి.ఓంకార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు హ్ట్ట్ప్స్://ఇటి.వళ్ళిఖఅస్త్రుఖు.స్త్రశీజ.ఐఅ వెబ్‌సైట్ ద్వారా మే 14 నుంచి జూన్ 8 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణతతో పాటు 14 సంవత్సరాలు నిండి ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్, సిఎన్‌సి మిషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికిల్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.100 రుసుముతో దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ
## డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు కొనసాగింపు



వికారాబాద్ మే 12 నేటి శుభోదయ :వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు రెండవ రోజు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక నిపుణుడి ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం యోగ కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి వి గీతలక్ష్మీ పట్నాయక్ తెలిపారు.విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. మంచి అలవాట్లు అలవరుచుకోవడం, సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.అలాగే బ్రిడ్జి కోర్సుల ప్రాముఖ్యత, ఉన్నత విద్య కోసం పీజీ కోర్సులకు ఎలా సిద్ధం కావాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

--- హైవేపై ఎదురెదురుగా ఢీకొన్న లారీలు

--- ఇద్దరు సజీవ దహనం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం వైజాగ్ నుంచి మహారాష్ట్ర వెళ్తున్న బొగ్గు లారీ, మర్రిపేడ నుంచి ఖమ్మం వైపు వెళుతున్న ఆలుగడ్డ లోడ్ లారీ, మండలంలోని మేకల తండా స్టేజి సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో రెండు లారీలు నుజ్జునుజ్జు కాగా, ప్రమాద దాటికి బొగ్గులోడ్ లో మంటలు చెలరేగాయి. క్షణంలో మంటలు వ్యాపించి ఇద్దరు సజీవ దహనం అయ్యారు.నందిగామ సమీప గ్రామమైన బొగ్గు లారీ డ్రైవర్ జేమ్స్ తో పాటు, మరో వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీశ్ ప్రమాద స్థలానికి చేరుకొని, ఫైర్ ఇంజన్ రప్పించి అగ్నిమాపక సిబ్బంది ద్వారా మంటలను అదుపు చేశారు. జేసీబీ సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో హైవేపై 5 కిలోమీటర్ల మేర భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## బీరప్ప పండుగలో ఎంపీ ఆర్ కృష్ణయ్య
## ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 12:కందుకూరు మండల పరిధిలోని సోమవారం లేమూరు గ్రామంలోశ్రీశ్రీశ్రీ బీరప్ప కామరాతి దేవాలయంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యతో కలిసి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ బీరప్ప దేవుని వల్ల కురుమలంతా పండుగను ప్రశాంతంగా జరుపుకొని అందరికీ మంచి జరగాలని అదేవిధంగా పాడిపంటలు మంచిగా పండాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన వీరప్ప స్వామిని దర్శించుకున్నారుఈ కార్యక్రమంలో బిసి ఫ్రంట్ చైర్మన్ గొరిగే మల్లేష్ యాదవ్ కొత్త కురుమ శివకుమార్ మంగమ్మ బండ ఆంజనేయులు బజార్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి పర్వదినం భక్తిశ్రద్ధల సమాహారం.
## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడం మన బాధ్యత.

అన్నప్రసాద వితరణ గొప్ప సేవా కార్యక్రమం.సేవా దృక్పథంతోనే సమాజంలో

మార్పు సాధ్యం.ఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యత అవసరం.

సకల జనులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు.



కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 12,( నేటి శుభోదయ),హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని పలు దేవాలయాలను కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు, ఆలయ కమిటీలు ఏర్పాటు చేసిన అన్నప్రసాద పంపిణి కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, హేమచంద్రపురం సర్పంచ్ అంజలి,నాయకులు మోహమ్మద్ యూసుఫ్, బోయిన విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్ కు ఎంపీ రవిచంద్ర నివాళి



ఖమ్మం, నేటి శుభోదయ ::: గాయత్రి గ్రానైట్ కంపెనీ మాజీ మేనేజర్ చంద్ర శేఖర్ సింగ్ (సిఎస్) కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం నివాళులు అర్పించారు. గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన సిఎస్ మృత దేహాన్ని ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల బ్లూ సీ విల్లాలోని ఆయన నివాసం లో ఉంచారు. ఎంపీ రవిచంద్ర, సతీమణి విజయలక్ష్మి, సోదరుడు వద్దిరాజు కిషన్ తదితరులు సిఎస్ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి ప్రకటించారు. ఎంపీ రవిచంద్ర తో పాటు ప్రముఖులు అర్జెసి కృష్ణ, శాఖమూరి రమేష్, పారా నాగేశ్వరరావు, పారుపల్లి ఉషాకిరణ్, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ సింగ్, ఎంపీ రవిచంద్ర తనయులు వద్దిరాజు శ్రీనివాస్, సాయి నిఖిల్, నాగరాజు, కంపెనీ సిబ్బంది తదితరులు చంద్రశేఖర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.



# ధాన్యం, మొక్కజొన్న
# కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

క్షేత్రస్థాయిలో పర్యటించి

కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షించాలి.

ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తితే పూర్తి

బాధ్యత కలెక్టర్లదే.

గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా సదుపాయాలు

అందుబాటులో ఉంచాలి.

ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని


కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు.

జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12,( నేటి శుభోదయ ),రాష్ట్రంలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ఎంపీ వేమ్ నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి




రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కొనుగోలు కేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. గన్ని బ్యాగులు, హమాలీలు, తూకం యంత్రాలు తదితర అవసరమైన సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించాలని, రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఒప్పందం మేరకు వాహనాలు సమకూర్చని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాల్స్ తదితర భవనాలను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని సూచించారు.మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైన చోట పోలీస్ శాఖ సహకారంతో కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పూర్తి బాధ్యత సంబంధిత జిల్లా కలెక్టర్లదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు పంపించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం, ఇబ్బందులు తలెత్తకుండా ఇకముందు ప్రతి కొనుగోలు కేంద్రానికి ప్రత్యేక అధికారులను నియమించి తగిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కి తెలిపారు . గన్ని బ్యాగులు, హమాలీలు, రవాణా వాహనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోదాములకు తరలించేలా ప్రత్యేక ప్రణాళికతో వ్యవహరిస్తున్నామని చెప్పారు.అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపడుతున్నామని, అవసరమైన చోట తాత్కాలిక నిల్వ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ధాన్యం, మొక్కజొన్న సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తామన్నారు . ఈ వీడియో కాన్ఫరెన్స్ కు అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 99 రోజుల ప్రణాళిక ఎడ్యుకేషనల్ వీక్ సమ్మర్ క్యాంప్
## ముఖ్య అతిథి ఎంపీడీవో , ఎ బాల శంకర్
## మంచాల మండలంలో ఘనంగా సమ్మర్ క్యాంప్ ప్రారంభం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మే 12:మంచాల మండలం కేంద్రంలో సోమవారం 99 రోజుల ప్రణాళిక ఎడ్యుకేషన్ వీక్‌లో భాగంగా మంచాల మండలం పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ ఆరుట్ల పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం సమ్మర్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచాల మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎ. బాలశంకర్ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు తమ ప్రతిభను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.మండల విద్యాధికారి శ్రీ రాందాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆడుతూ, పాడుతూ,చక్కటి విషయాలను నేర్చుకుంటూ సమ్మర్ క్యాంప్‌ను వినియోగించుకోవాలని కోరారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి శోభ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమ్మర్ క్యాంప్‌లో పాల్గొని కొత్త విషయాలు నేర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాల ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ శ్రీ రవికాంత్ రెడ్డి, సి ఆర్ పి గిరీష్, టి పి ఎస్ ఉపాధ్యాయులు శ్రీకాంత్, ఇతర ఉపాధ్యాయులు, వివి లు విద్యార్థులు పాల్గొన్నారు.సమ్మర్ క్యాంప్‌కు హాజరైన విద్యార్థులను మంచాల మండల టీఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఆజ్మత్ ఖాన్ బి టి ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి శ్రీకాంత్ అభినందించారు.అలాగే మంచాల మండల అభివృద్ధి అధికారి శ్రీ ఎ.బాలశంకర్ జిల్లా పరిషత్ ముఖ్య ప్రణాళికాధికారి (సీఈఓ)గా పదోన్నతి పొందిన సందర్భంగా డాక్టర్ ఆజ్మత్ ఖాన్, కంబాలపల్లి శ్రీకాంత్, మండల విద్యాధికారి శ్రీ రాందాస్ తదితరులు వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఖమ్మంలో దొంగ నోట్ల కలకలం

--- ఆన్‌లైన్ పేమెంట్ పేరుతో గిరిజన మహిళలకు టోకరా

--- ప్రశ్నిస్తే దాడులు, అసలు నేరాన్ని కప్పిపుచ్చి వర్గపోరుగా కేటుగాళ్ల కుట్ర

--- ఆన్‌లైన్ చేస్తారా, క్యాష్ ఇస్తాం, ఖమ్మంలో వెలుగుచూసిన నయా మోసం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్‌లైన్ పేమెంట్ల యుగంలో సైబర్ నేరగాళ్లే కాకుండా, ప్రత్యక్షంగా కళ్లెదుటే మోసాలకు పాల్పడే ముఠాలు సైతం కొత్త పుంతలు తొక్కుతున్నాయి. అత్యవసరంగా ఆన్‌లైన్ పేమెంట్ చేయాలంటూ అమాయకులను నమ్మించి, తీరా వారు డబ్బులు పంపిన తర్వాత నకిలీ నోట్లు అంటగడుతున్న ఘటన ఖమ్మం నగరంలో తీవ్ర కలకలం రేపింది. దొంగ నోట్లను నిలదీసిన పాపానికి బాధితులపై భౌతిక దాడులకు దిగడమే కాకుండా, అసలు నేరాన్ని కప్పిపుచ్చుకునేందుకు ఈ వ్యవహారాన్ని వర్గాల మధ్య గొడవగా మార్చిన తీరు స్థానికంగా సంచలనంగా మారింది.నగరంలో నకిలీ నోట్ల చలామణికి ఓ ముఠా సరికొత్త మార్గాన్ని ఎంచుకుంది. ఆన్‌లైన్ లావాదేవీల పేరుతో అమాయక ప్రజలకు దొంగ నోట్లను అంటగడుతూ మోసాలకు పాల్పడుతోంది. ఖమ్మం పాత మున్సిపాలిటీ సమీపంలో మంగళవారం చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికులను విస్మయానికి గురిచేసింది.వివరాల్లోకి వెళితే.. ఇద్దరు గిరిజన మహిళలు ఫోటోలు దిగేందుకు స్థానికంగా ఉన్న ఓ ఫోటో స్టూడియోకి వెళ్లారు. అదే సమయానికి అక్కడికి ముస్లిం సంప్రదాయ వేషధారణలో వచ్చిన ఓ మహిళ వారిని మాటల్లో పెట్టింది. "తన స్నేహితులకు, బంధువులకు అత్యవసరంగా ఓ వెయ్యి రూపాయలు (ఆపై మొత్తం) ఆన్‌లైన్ ద్వారా పంపించాల్సి ఉందని, మీ ఫోన్ నుంచి ఆన్‌లైన్ పేమెంట్ చేస్తే తాను ఆ మొత్తాన్ని వెంటనే నగదు (క్యాష్) రూపంలో ఇస్తానని" మాయమాటలు చెప్పింది.సదరు మహిళ మాటలు నమ్మిన గిరిజన మహిళలు, మానవతా దృక్పథంతో స్పందించి ఆమె చెప్పిన నెంబర్‌కు తమ ఖాతా నుంచి ఆన్‌లైన్ పేమెంట్ చేశారు. అనంతరం ఆ మహిళ వారికి నగదు అందజేసింది. అయితే, ఆ నోట్లను పరిశీలించిన గిరిజన మహిళలకు అవి నకిలీ నోట్లు అని అనుమానం వచ్చింది. వెంటనే అప్రమత్తమైన వారు, "ఈ నోట్లు తేడాగా ఉన్నాయి, మాకు ఇవి వద్దు, మా పేమెంట్ మాకు తిరిగి కొట్టేయండి" అని సదరు మహిళను నిలదీశారు.--- ప్రశ్నిస్తే ఎదురుదాడి అసలు రంగు బయటపడటంతో ఆ మహిళ, బాధితులపై ఎదురుదాడికి దిగింది. "నా దగ్గర ఈ నోట్లే ఉన్నాయి. కావాలంటే తీసుకోండి, లేకుంటే లేదు" అంటూ దురుసుగా ప్రవర్తించింది. బాధితులు తమ డబ్బుల కోసం పట్టుబట్టడంతో, ఆమె వెంటనే తన స్నేహితులకు, బంధువులకు కబురు చేసి అక్కడికి రప్పించింది. గుంపుగా వచ్చిన వారు ఆ గిరిజన మహిళలపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు.--- నేరాన్ని కప్పిపుచ్చుకునే కుట్ర తాము నకిలీ నోట్లు చలామణి చేస్తున్న విషయం ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో సదరు దుండగులు పథకం ప్రకారం వ్యవహరించారు. తమ వర్గానికి చెందిన మరింత మంది వ్యక్తులను ఘటనా స్థలానికి రప్పించి, అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. దొంగ నోట్ల వ్యవహారాన్ని పూర్తిగా మరుగున పడేసి, రెండు వర్గాల మధ్య జరిగిన గొడవగా (కమ్యూనల్ ఇష్యూ) దీనిని చిత్రీకరించి నగరంలో హల్‌చల్ చేశారు.అమాయకులను లక్ష్యంగా చేసుకుని దొంగ నోట్లను చలామణి చేయడమే కాకుండా, ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడి మతపరమైన గొడవలుగా సృష్టించేందుకు ప్రయత్నించిన ఈ ఘటనపై పోలీసులు దృష్టి సారించాలని, ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

## మిషన్ భగీరథ పథకం అమలులో ప్రభుత్వం విఫలం.

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12,( నేటి శుభోదయ),ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణం, బోర్ల తవ్వకం పనుల పురోగతిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమని చెప్పుకుంటున్న మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో విఫలమైందని, పనుల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నిధుల మంజూరు విషయంలో ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఆయన నిలదీశారు. నీటి సమస్య పరిష్కారం కోసం తాను అందించిన ప్రతిపాదనలను ప్రభుత్వం పక్కన పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా ప్రజలు అల్లాడకుండా నిరంతరం నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నిధుల కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని, అయితే ఉన్న వనరులతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అధికారులు తిరుమలేశ్, శివయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పథకం అమలులో ప్రభుత్వం విఫలం

--- ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధుల మంజూరులో సర్కార్ నిర్లక్ష్యం

--- నీటిపథకాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలి

--- నిధుల కొరత సాకుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయొద్దు

--- తాగునీటి సమస్యను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించాలి

--- సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి లేకపోతే ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

--- ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

--- నీటి సరఫరా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

--- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశించారు. మంగళవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణం, బోర్ల తవ్వకం పనుల పురోగతిపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పనుల్లో జరుగుతున్న నిర్లక్ష్యంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల తాగునీటి అవసరాల కోసం నిధులు మంజూరు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ తీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకమని చెప్పుకుంటున్న మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో విఫలమైందని, పనుల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. నిధుల మంజూరు విషయంలో ప్రభుత్వం చూపుతున్న వివక్షను ఆయన నిలదీశారు. నీటి సమస్య పరిష్కారం కోసం తాను అందించిన ప్రతిపాదనలను ప్రభుత్వం పక్కన పెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి దృష్ట్యా ప్రజలు అల్లాడకుండా నిరంతరం నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. నిధుల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, అయితే ఉన్న వనరులతో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అధికారులు తిరుమలేశ్, శివయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో బియ్యం అందజేత

-వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్



నేటిశుభోదయ:తలకొండపల్లి : లకొండపల్లి మండలం మాదాయపల్లి గ్రామంలో గౌడ కులానికి సంబంధించిన గుండె భాస్కర్ గౌడ్ మరణించిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాని పరామర్శించి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, మంచి నూనెను అందజేసిన వెల్జాల్ గౌడ సంఘం నాయకులు.ఈ సందర్భంగా వెల్జాల్ గౌడ సంఘం అధ్యక్షుడు తిరుమణి రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామ గ్రామాన గౌడ సంఘం ఏర్పాటు చేసుకొని సంఘం తరపున ఆ గ్రామంలోని గౌడ కులస్తులకు అనివార్యకారణములచే ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబానికి వారి యొక్క గ్రామ గౌడ సంఘం తరపున సహాయ సహకారాలు అందించాలని వెల్జాల్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడిగా కోరుతున్నానని రాఘవేందర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడుపబ్బ అభిలాష్ గౌడ్ సాయి కుమార్ గౌడ్ ఆంజనేయులు గౌడ్ శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

## సమన్వయంతో పని చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి

బక్రీద్ సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్,సీ.పీ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి,పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు.బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం,గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం,జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్,సీ.పీ సమీక్షించారు.బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని



ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు.జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు.గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని,తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు.ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ,ఎక్కడ కూడా గోవులు,ఒంటెలను వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని,రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు.పశువులను తరలించడానికి,వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు.బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి,సాలూర,పోతంగల్,ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు,సాటాపూర్,యంచ,ఇందల్వాయి,ఉమ్మెడ,జన్నెపల్లి,మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు.రెవెన్యూ,పోలీస్,రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు.నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని,క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు.సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ,వాటికి పశుగ్రాసం,నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.సాటాపూర్,ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా,పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు.వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని,వ్యర్థాలను వెంటదివెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్,పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు.సున్నితమైన,సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అదనపు డీసీపీ శుభం ప్రకాష్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి,నిజామాబాద్,ఆర్మూర్ ఏసీపీ లు ప్రకాష్ యాదవ్,వెంకటేశ్వర్ రెడ్డి,డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ దుర్గా ప్రమీల,ఎంవీఐ లు శ్రీనివాస్,కిరణ్,పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గంగాధరయ్య,పోలీస్,రెవెన్యూ,పశు సంవర్ధక,పంచాయతీ,మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం.......!

## 22 లక్షల మంది విద్యార్థులకు బిజెపి సమాధానం చెప్పాలి

## సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12,( నేటి శుభోదయ ),రాజస్థాన్ రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ పేరుతో అధికారంలో ఉన్న బిజెపి నీట్ పరీక్ష పేపర్ ను లీక్ చేసి 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటాలు ఆడుతున్నారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి విమర్శించారు. ఈనెల మూడో తేదీన దేశ వ్యాప్తంగా జరిగిన నీటి పరీక్ష 22 లక్షల మంది విద్యార్థులు రాసారని అన్నారు. కేంద్రంలో రాజస్థాన్లో అధికారులు ఉన్న బిజెపి ఎన్డీఏ సర్కార్ నీట్ పేపర్లను లీక్ చేసి ఇప్పుడు అర్ధాంతంగా పరిష రద్దు చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. కేంద్రంలోబిజెపి అధికారం చేపట్టిన నాటినుండి అనేక రకాల 89 పరీక్ష పత్రాలు లీకైనవని నర్సారెడ్డి గుర్తు చేశారు. ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్ గుజరాత్ ఉత్తరప్రదేశ్ లోని అత్యధికంగా జాతీయ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని అన్నారు. బిజెపి చేస్తున్న లీక్ రాజకీయాలతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరాల తరబడి కష్టపడి చదివి పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఇప్పుడు మోడీ ఏం సమాధానం చెబుతారని నర్సారెడ్డి ప్రశ్నించారు. నీట్ పరీక్షకు అత్యధికంగా పేద మధ్యతరగతి విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఆశతో హాజరై తమ భవిష్యత్తుపై కలలు గంటన్న సమయంలో పేపర్ లీక్ పేరుతో రద్దు చేయడం దుర్మార్గమని అన్నారు. వైద్య విద్యార్థుల జీవితాలతో చెలగాటలాడుతున్న బిజెపికి విద్యార్థులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. పేపర్ లీకేజీ బిజెపి పాలిత రాష్ట్రంలోనే జరిగినప్పటికీ కేంద్ర కొనసాగిల్లోనే పనిచేసే సిబిఐ విచారణతో ఏ నిజాలు బయటకు వస్తాయని నర్సారెడ్డి ప్రశ్నించారు. సిపిఐ విచారణ ఇది కేవలం కంటి తరుపు చర్య తప్ప నిజమైన బాధ్యులను శిక్షించే ఉద్దేశం బిజెపి సర్కార్కు లేదని నరసారెడ్డి అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ పెద్దలు నీట్ పరీక్ష పత్రాల లీకేజీ పై చర్యలు చేపట్టకపోతే సిపిఐఎం ఆధ్వర్యం లో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ చర్యలతో విద్యార్థిని విద్యార్థులు మనోవేదనకు గురి కావద్దని పట్టుదలతో మరోసారి పరీక్షకు హాజరై సత్తా చాటాలని నర్సారెడ్డి నీటి విద్యార్థులను కోరారు.

# ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ : విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.పదవ తరగతిలో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన వారికి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో రెమిడియల్ క్యాంప్ పేరిట ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు.జిల్లా కేంద్రంలోని శంకర్ భవన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతోనూ భేటీ అయ్యారు.ఒకటి,రెండు సబ్జెక్టులలో తప్పిపోయినంత మాత్రాన అనవసర ఆందోళనకు గురి కావద్దని సూచించారు.అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు మరో మూడు వారాల వరకు సమయం




మిగిలి ఉన్నందున ఏకాగ్రతతో శ్రద్ధగా చదువుకోవాలని,శిక్షణ తరగతులకు క్రమం తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.మీరు మీ కోసం కష్టపడి చదివి మంచి మార్కులు సాధిస్తే,మీ తల్లిదండ్రులు కూడా ఎంతో సంతోషిస్తారని అన్నారు.జీవితంలో ఓటములు ఎదురవడం సహజమేనని,వాటిని భవిష్యత్తు విజయాలకు సోపానాలుగా మార్చుకోవాలని హితవు పలికారు.ఉన్నత స్థానాలకు చేరాలంటే షార్ట్ కట్స్ అంటూ ఏవీ ఉండవని,విద్యార్థి దశలో కష్టపడితే జీవితం అంతా సుఖ సంతోషాలతో గడపవచ్చని మార్గనిర్దేశం చేశారు.స్పష్టమైన గమ్యాన్ని నిర్దేశించుకుని,ప్రణాళికాబద్ధంగా అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు.అడ్వాన్స్ సప్లిమెంటరీలో మంచి మార్కులు సాధించడమే లక్ష్యంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,సెల్ ఫోన్లను కొన్నాళ్ళ పాటు పక్కన పెట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ విషయంలో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కట్టడి చేయాలని,వారి ఉజ్వల భవిష్యత్తు కోసం స్మార్ట్ ఫోన్ల విషయంలో కొంత కటువుగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

### సమ్మర్ క్యాంప్ ను సందర్శించిన కలెక్టర్

వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల కోసం శంకర్ భవన్ పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు.ఈ శిబిరంలో విద్యార్థులకు వివిధ అంశాలలో అందిస్తున్న తర్ఫీదు గురించి ఆరా తీశారు.చిన్నారులతో కలెక్టర్ ముచ్చటిస్తూ వారి అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు.వేసవి సెలవులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని,డాన్స్,సింగింగ్,ఇండోర్ గేమ్స్ వంటి వాటిలో మెళుకువలను నేర్చుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులను పలు అంశాలపై ప్రశ్నలు వేస్తూ,చక్కగా సమాధానాలు ఇచ్చిన చిన్నారులకు కలెక్టర్ ప్రత్యేకంగా బహుమతులు,చాక్లెట్లు అందజేశారు.కలెక్టర్ వెంట జిల్లా విద్యా శాఖ అధికారి పి.అశోక్,ఎంఈఓ లు సాయిరెడ్డి,అరవింద్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయన్న తదితరులు ఉన్నారు.

# ధాన్యం రవాణాకు లారీలు సమకూర్చని కాంట్రాక్టర్ పై కేసు నమోదు

మిల్లర్లు,ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి సమావేశం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఆటంకాలు కలిగేలా వ్యవహరిస్తున్న వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి,కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు.ధాన్యం రవాణాకు లారీలు సమకూర్చని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం రైస్ మిల్లర్లు,ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో ప్రభుత్వ సలహాదారు,కలెక్టర్ సమావేశం నిర్వహించారు.కొనుగోలు కేంద్రాల నుండి నిర్దేశిత రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు సకాలంలో లారీలు సమకూర్చని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పలు చోట్ల రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని,రైతుల ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని తేల్చి చెప్పారు.బాల్కొండ సెక్టార్ లో కొనుగోలు కేంద్రాలకు వాహనాలను సమకూర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తీరును తీవ్రంగా పరిగణిస్తూ,సదరు కాంట్రాక్టర్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు లిఖిత పూర్వకంగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అన్ని కొనుగోలు కేంద్రాలకు సరిపడా సంఖ్యలో లారీలను సమకూర్చాలని కాంట్రాక్టర్లకు సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా కొనసాగేలా రైస్ మిల్లర్లు కూడా పూర్తి స్థాయిలో సహకరించాలని,రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత మిల్లర్లపై కూడా ఉందన్నారు.సరిపడా హమాలీలను సమకూర్చుకుని మిల్లుల వద్ద వెంటదివెంటనే ధాన్యం ఆన్ లోడింగ్ జరిగేలా చొరవ చూపాలని మిల్లర్లకు సూచించారు.కడ్తా,తరుగు పేరుతో ఎవరైనా రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.అవసరమైతే నిజామాబాద్ మార్కెట్ యార్డులో పని చేస్తున్న హమాలీ కార్మికుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ధాన్యం లోడింగ్,ఆన్ లోడింగ్ కు ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా ప్రణాళికాబద్ధంగా,సమన్వయంతో పని చేయాలని సూచించారు. రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని తేవాలికొనుగోలు కేంద్రాలకు రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని తరలించి పూర్తి స్థాయిలో ప్రభుత్వం ప్రకటించిన మేరకు మద్దతు ధర పొందాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు.నాణ్యతా ప్రమాణాలకు లోబడి,శుభ్రపరచిన ధాన్యాన్ని తెస్తే,ఎలాంటి తరుగు,కోత లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తారని అన్నారు.ఈసారి రబీలో ఆశించిన దానికంటే ఎక్కువగా మొక్కజొన్న,వరి ధాన్యం దిగుబడులు వచ్చాయని,అయినప్పటికీ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేస్తున్నామని అన్నారు.కొంతమంది ప్రజాప్రతినిధులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దుయ్యబట్టారు.మొక్కజొన్న కొనుగోలు,ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని,ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు రానివ్వమని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి,అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి,సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్,డీసీఓ శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి,డీటీసీ దుర్గా ప్రమీల,మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి,మార్కెట్ కమిటీ కార్యదర్శి అర్చన,రైస్ మిల్లర్లు,ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ బీజేపీ అక్రమ సంబంధాన్ని ఎండగట్టిన బి ఆర్ఎస్ నేతలు..

పోక్సో కేసు బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ హెచ్ 65 పై భారీ నిరసన..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..తెలంగాణ లో సంచలనం రేపిన పోక్సో కేసు ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ, మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతా రెడ్డి బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ ల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం చందా నగర్ లో భారీ నిరసన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి ఎన్ హెచ్ 65 హైవేపై బైఠాయించి రోడ్డును దిగ్బంధించారు. మైనర్ బాలికకు న్యాయం చేయాలి, దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి, “కాంగ్రెస్ -- బీజేపీ రాజకీయ నాటకాలు ఆపాలి” అంటూ నినాదాలు చేశారు.మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతా రెడ్డి మాట్లాడుతూతెలంగాణలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారింది. దోషులను కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని” డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో పొట్ట నరేందర్ యాదవ్ మాట్లాడుతూ..ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించవలసిన ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం మౌనం వహించడం దురదృష్టకరం. మైనర్ బాలికపై జరిగిన అమానుష ఘటనపై కాంగ్రెస్ ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం స్పష్టమైన వైఖరి చెప్పాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు” అని హెచ్చరించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు రోజా, మమత, నాగమణి, వాలా హరీష్ రావు, మిద్దెల మల్లారెడ్డి, తిరుమలేష్, కె.రాములు, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, సంతోష్ రెడ్డి, నిమ్మల రామకృష్ణ గౌడ్, శివరాజ్, గోపరాజు శ్రీనివాస్, శ్రీకాంత్, ప్రకాష్, వద్దే శ్రీనివాస్, వాకిటి శంకర్, నవీన్ యాదవ్, ప్రమోద్, ఫౌస్, బాబుమోహన్ మల్లేష్, సుభాష్ రాథోడ్, బీఆర్ఎస్వీ రాజు, షరీన్, వద్దే రాజు, జహంగీర్ తదితరులు పాల్గొని బాధిత బాలికకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిరసన కారణంగా కొంతసేపు ఎన్ హెచ్ 65 హైవే పై ట్రాఫిక్‌కు అంతరాయం కలగగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులతో చర్చలు జరిపి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

## ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టుల సమస్యను పరిష్కరించండి టి యు డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ



హైద్రాబాద్ మే 12 నేటి శుభోదయ వివిధ కేటగిరిలా మాదిరిగానే,ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులు కూడా మీడియా అక్రెడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకునేలా వెబ్ సైట్ లో అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర వీడియో జర్నలిస్ట్స్ యూనియన్ అధ్యక్షులు నందూరి హరీష్ తో కలిసి,రాష్ట్ర సమాచార శాఖ అదనపు సంచాలకులు జగన్ దృష్టికి ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టుల సమస్యను ఆయన తీసుకెళ్లారు.దీనిపై జగన్ స్పందిస్తూ..ఒకటి రెండు రోజుల్లో వెబ్ సైట్ లో ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులు దరఖాస్తు చేసుకునే ఆప్షన్ పొందుపర్చుతామని,వీడియో క్లిప్పులను పెన్ డ్రైవ్ ద్వారా తమకు అందిస్తే సరిపోతుందని సూచించారు.

## బేరి రామచంద్రయాదవ్ కు జన్మదిన శుభాకాంక్షల వెలువ..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ..తెలంగాణ బీసీ కులాల సంఘాల నాయకుడు, ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బీసీ ఉద్యమ నాయకుడు, బీసీల అభ్యున్నతికి నిరంతరం పాటుపడుతున్న బేరి రామచంద్ర యాదవ్ కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బేరి రామచంద్ర యాదవ్ పుట్టినరోజు ను పురస్కరించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బేరి రామచంద్ర యాదవ్ జన్మదిన సందర్భంగా పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందరినీ ఆప్యాయంగా పలుకురించి అందరిని ఆదరిస్తున్న ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగాఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని వేడుకున్నారు బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు అందెల కుమార్ యాదవ్ బీసీ కులాల ఐక్యవేదిక ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, బీసీ నాయకులు నరసింహ యాదవ్, నేను రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ ప్రొప్రైటర్ కుషాల్ రెడ్డి శేరిలింగంపల్లి బీసీ సంఘం నాయకులు మనోజ్ ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాల నాయకులు యాదవ సంఘాల నాయకులు అభిమానులు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపినారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు, మిత్రులకు, స్నేహితులకు ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు ఘనంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పుట్టినరోజు వేడుకలు..



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతానని,నిరంతరం ప్రజల మధ్య ఉండడమే తనకిష్టమని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని నగరంలోని ఆయా డివిజన్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ఇందూరు నగర ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యే గా ఎదిగానన్నారు.ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం పూర్వజన్మ సుకృతం అన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.నగరంలోని 19వ డివిజన్ కంటేశ్వర్ ఆలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని,కార్పొరేటర్ నాగోల్ల లక్ష్మీనారాయణ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.జిల్లా జనరల్ ఆసుపత్రిలో పేదలకు పండ్ల పంపిణీ చేపట్టారు.అలాగే మిర్చి కాంపౌండ్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.సుమారు 60 మంది అభిమానులు రక్తదానం చేశారు.27వ డివిజన్ కార్పొరేటర్ కల్పే అర్చనా చిరంజీవి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే 28వ డివిజన్ కార్పొరేటర్ మల్కాయ్ మహేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు లు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ లో పాల్గొన్నారు.అలాగే స్నేహ సొసైటీలో దివ్యాంగ విద్యార్థులకు అన్నదానంతో పాటు పెన్నులు,బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## వీరభద్రుని సన్నిధిలో వేం నరేందర్ రెడ్డి

### . పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు



కురవి, మే 12 (నేటి శుభోదయ) : రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి మంగళవారం కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రావణపు సత్యనారాయణ, అర్చకులు పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. వేం నరేందర్ రెడ్డి వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమా, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ శ్రావణపు సత్యనారాయణ నాయకత్వంలో ఆలయ అధికారులు, అర్చకులు ప్రత్యేక స్వాగతం ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వీరభద్ర స్వామి చల్లగా చూడాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రిగా అవతరించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రళయ రుద్రుడైన వీరభద్ర స్వామిని మనసారా ప్రార్థిస్తే కోరుకున్న కోరికలు నెరవేరుతాయని వేం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, జిల్లా పార్టీ సెక్రటరి నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, జిల్లా పార్టీ ట్రెజరీ గార్లపాటి వెంకటరెడ్డి, సిరోలు మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి కరుణాకర్ రెడ్డి, టిపిసిసి హెల్త్ అండ్ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ధరావత్ డాక్టర్ వీరన్న నాయక్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవిర మోహన్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్, సీనియర్ వార్డు మెంబర్ దళితరత్న దైద భద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు దడిగల డాక్టర్ శరత్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్, సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్, సోషల్ మీడియా దయ్యాల శ్రీధర్, కొర్ని అనిల్, తదితరులు ఉన్నారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లోని జిల్లా ఉప వైద్యాధికారులు ప్రోగ్రాం అధికారులు ఇతర అధికారులతో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై డాక్టర్ బి రాజశ్రీ తన ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ..అధికారులు అందరూ సమయపాలన పాటిస్తూ కిందిస్థాయి సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలన్నారు.ఆరోగ్య ఉప కేంద్ర స్థాయిలో,పిహెచ్సి స్థాయిలో రికార్డులు,రిజిస్టర్లు అందుబాటులో ఉండాలన్నారు.డిప్యూటీ డిఎంహెచ్వోలు,ప్రోగ్రాం అధికారులు ఆరోగ్య ఉప కేంద్రస్థాయిలో తనిఖీలు చేయాలన్నారు.హెచ్ పి వి వ్యాక్సినేషన్ ఇంకా ప్రారంభించనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అర్హులైన బాలికల తల్లిదండ్రులకు అవగాహన కలిగించి హెచ్పీవీ టీకాలను నిర్దేశించిన లక్ష్యాల కనుగుణంగా ఇవ్వలన్నారు.జిల్లాలో మీజిల్స్ రూబెల్లా కేసులు నూతనంగా 13 వచ్చాయని అక్కడ సర్వే నిర్వహించి తగిన చర్యలు చేపట్టాలన్నారు.వైద్యాధికారులు,పర్యవేక్షణ అధికారులు హెచ్పీవీ లబ్ధిదారుల జాబితా ప్రకారంగా వారికి అవగాహన కలిగిస్తూ హెచ్పీవీ టీ కాలను ఇవ్వాలన్నారు.జీవన శైలి వ్యాధుల పరీక్షలను కేంద్రాల వారీగా పూర్తిచేసే లైన్ లిస్టు తయారు చేయాలన్నారు.జీవనశైలి వ్యాధుల పరీక్షలను జిల్లాలో 70 శాతం పూర్తి చేయగా పట్టణా ఆరోగ్య కేంద్రాల పరిధిలో కేవలం 40 శాతం మాత్రమే చేయడం జరిగిందని దీనిని 80% పైగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఎంఓ లాగిన్ లో పెండింగ్ లో ఉన్న వాటిని ఫాలో అప్ ద్వారా పూర్తి చేయాలన్నారు.ఏఎన్ఎం వాలిడేషన్ త్వరగా పూర్తి చేసి ఎం ఓ లాగిన్ కు పంపాలన్నారు.ప్రభుత్వ,ప్రైవేటు గా చికిత్స తీసుకుంటున్న గుండెజబ్బులు మధుమేహం క్యాన్సర్ వ్యాధిగ్రస్తులు అందరూ ఎన్సీడీ పోర్టల్ లో నమోదు కావాలన్నారు.జిల్లాలో క్షయ రహిత గ్రామాలు ప్రస్తుతం 20 ఉండగా ప్రతి గ్రామ పంచాయతీని క్షయ రహిత గ్రామపంచాయతీగా మార్చటానికి ప్రయత్నించాలన్నారు.ఇందుకోసం ముందుగా రెడ్ ఫ్లాగ్ లక్షణాలను గుర్తించాలని అన్నారు.గర్భిణీ స్త్రీలు అందరికీ హెచ్ఐవి పరీక్షలతో పాటు లైంగిక సంబంధ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలన్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉప కేంద్రాలన్నింటిలో పరిసరాల పరిశుభ్రతను,శుభ్రతను పాటించాలని అన్నారు.సీనియర్ అసిస్టెంట్ లందరూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేసే ప్రతి వైద్య ఉద్యోగి యొక్క రికార్డులను వ్యక్తిగత సమాచారాన్ని తప్పులు లేకుండా భద్రపరచాలన్నారు.పర్యవేక్షణ అధికారులందరూ ఉపకేంద్రస్థాయిలో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రస్థాయిలో ఆరోగ్య సేవలను,రిపోర్టులను,రికార్డుల జాబితాను లక్ష్యాలకు అనుగుణంగా సవరిస్తూ పర్యవేక్షించాలన్నారు.ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు.లక్ష్యాలు చేయరని విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై శాకాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## కురవి వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి

# రూ.50 కోట్ల నిధులు కేటాయించాలి

. రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి సిపిఐ వినతి



కురవి, మే 12 (నేటి శుభోదయ) : మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కొరివి గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని సిపిఐ నాయకులు రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డిని కోరారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన అనంతరం తొలిసారిగా కొరివి వీరభద్ర స్వామి ఆలయానికి వచ్చిన వేం నరేందర్ రెడ్డిని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. కొరివి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, చెరువు సుందరీకరణ, గెస్ట్ హౌస్ నిర్మాణం, మాడవీధుల అభివృద్ధి, ఆధునిక సౌకర్యాలతో సత్రాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆలయానికి భక్తుల రాక పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న, బుర్ర సమ్మయ్య, దూది కట్ల సారయ్య, కలగూర నాగరాజు, పోలేపాక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# - రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి : ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

--- ప్రతి రైతుకు పూర్తి అవగాహన కల్పించి రీ సర్వే చేయాలి

--- ప్రభుత్వ భూములు, రహదారులు, ప్రజా స్థలాల వివరాలు కోఆర్డినేట్లతో నమోదు చేయాలి

--- రోజుకు ప్రతి బృందం 50 నుండి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలి

--- సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ సమాంతరంగా కొనసాగాలి

--- తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో చేస్తున్న రీ సర్వే అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: రీ సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం పరిశీలించి రీ సర్వే నిర్వహిస్తున్న అధికారులను కలిసి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కాకరవాయి గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని, భూ వివాదాల పరిష్కారం, భూ రికార్డుల నవీకరణ లక్ష్యంగా రీ సర్వే చేపట్టి, భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయనున్నట్లు చెప్పారు. రైతు వేదికను కేంద్రంగా చేసుకుని అక్కడే కంప్యూటర్ ఏర్పాటు చేసి భూ వివరాలను నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో రీ సర్వే నిర్వహణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి బృందంలో ఒక సర్వేయర్, జీపీవోలు ఉంటారని చెప్పారు.రీ సర్వే ప్రక్రియలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, జీవో ప్రకారం విధి విధానాలు అమలు చేయాలని ఆదేశించారు. మొదట ఫారం-6 ఇవ్వాలని, అనంతరం 15 రోజుల గడువు పాటించిన తరువాతే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. నిబంధనల ప్రకారం పూర్తి ప్రక్రియను గుర్తించి అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం ఎస్ఓపీ సిద్ధం చేసుకుని దశలవారీ విధానాన్ని ఖచ్చితంగా అనుసరించాలని తెలిపారు.గ్రామంలోని అన్ని రహదారులు, ప్రజా స్థలాలు, ప్రభుత్వ భూములు, ప్రభుత్వ సంస్థల భూముల వివరాలను కోఆర్డినేట్లతో సహా ఖచ్చితంగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల వివరాలను స్పష్టంగా పంచనామా చేసి నమోదు చేయాలని సూచించారు.ప్రతి బృందం రోజుకు 50 నుంచి 70 ఎకరాల వరకు రీ సర్వే పూర్తి చేయాలని, ఐదు బృందాలు కలిసి రోజుకు సుమారు 250 నుంచి 300 ఎకరాల వరకు సర్వే నిర్వహించాలని కలెక్టర్ లక్ష్యాలను నిర్దేశించారు. ప్రతిరోజూ ఉదయం 7 గంటలకే బృందాలు క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి రైతు పేరు, భూ విస్తీర్ణం, పూర్తి వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ప్రతిరోజూ సర్వే నివేదికలు సమర్పించాలని, సర్వే వివరాల డేటా ఎంట్రీ, మ్యాప్ తయారీ ప్రక్రియ సమాంతరంగా కొనసాగాలని తెలిపారు.ఈ గ్రామంలో ఆర్ఎస్ఆర్ పట్టా విస్తీర్ణ సమస్యలు ఉన్నందున వాటి పరిష్కారం కోసం రీ సర్వే చేపడుతున్నామని తెలిపారు. రీ సర్వే ద్వారా ఎవరూ తమ భూమి విస్తీర్ణాన్ని కోల్పోరని స్పష్టం చేశారు.ప్రస్తుతం గ్రామంలో సర్వే నంబర్ల విషయంలో ఉన్న గందరగోళం పూర్తిగా తొలగిపోతుందని, అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.రీ సర్వే విజయవంతంగా నిర్వహించాలంటే గ్రామ సభలు నిర్వహించడం తప్పనిసరి అని చెప్పారు. రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న మూడు గ్రామాల ప్రజలందరినీ గ్రామ సభకు ఆహ్వానించాలని సూచించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలని అధికారులకు సూచించారు.క్షేత్రస్థాయిలో రీ సర్వే సమయంలో వివిధ సమస్యలు వచ్చే అవకాశముందని, అందుకే ఆర్డీఓ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే కమిటీకి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, కమిటీ ఆమోదించిన తరువాత మాత్రమే సర్వే ప్రక్రియ కొనసాగించాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి వివాదాలకు దిగకుండా సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, సర్వేయర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటమి ఒక గెలుపుకు నాంది

--- అపజయాలను సోపానాలుగా మార్చుకొని విజయాలు సాధించండి : జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని




ఖమ్మం, నేటి శుభోదయ ::: కూసుమంచి ఉన్నత పాఠశాలలో నడుస్తున్న సమ్మర్ క్యాంపులను మంగళవారం ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని పరిశీలన చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ ఎస్ సి పరీక్షలలో ఫెయిల్ అయినవిద్యార్థులకు 5 రెమెడియల్ సమ్మర్ క్యాంపులు ఏర్పాటు చేశారు. ఎస్ ఎస్ సి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమెడియల్ సమ్మర్ క్యాంపు లు ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారిణి.జిల్లా వ్యాప్తంగా జడ్ పి హెచ్ ఎస్ కుసుమంచి, జడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ సత్తుపల్లి, జిహెచ్ఎస్ శాంతినగర్, జిహెచ్ఎస్ ఎన్ ఎస్ సి కాలనీ, జిహెచ్ఎస్ టి వి ఎం మధిర పాఠశాలలో ఎస్ ఎస్ సి రెమిడీయల్ క్యాంపులు ప్రారంభమైనది.ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమెడియల్ సమ్మర్ క్యాంపు ని కూసుమంచిలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితంలో జయాలు అపజయాలు కలగలిపి ఉంటాయని ప్రతి ఓటమి పూర్తిగా తీసుకొని దానికి కారణాలు విశ్లేషించుకుని ఎదిగినప్పుడే జీవితం విజయాల బాటలో పయనిస్తుందని అన్నారు. అందుకు దారుణంగా తన జీవితాన్ని ప్రస్తావిస్తూ రకరకాల పోటీ ఉద్యోగాలకు పోటీ పడి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విషయాన్ని చెప్పి క్యాంపు లోని విద్యార్థులను ఉత్తేజపరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కూసుమంచి ఎంఈఓ వీరాస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఎంఓ పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పడిపోవడం , ఫెయిల్ కావటం తప్పు కాదని, కానీ మళ్ళీ ప్రయత్నించి గెలవకపోవడం తప్పు అని చెప్తూ ఈ రెమెడియల్ క్యాంపు సమర్థవంతంగా వినియోగించుకొని రానున్న పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణులు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, ముదిగొండ ఎంఈఓ లు, ఆయా మండలాల్లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## యోగ భారతీయ సంస్కృతి నుండి వచ్చిన గొప్ప వరం



మంథని, మే-12,నేటి శుభోదయ:మంథని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథనిలో "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" విద్యా వారోత్సవాల రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరశయ్య విద్యార్థులకు, అధ్యాపకులకు యోగ సాధన తరగతులను ప్రారంభిస్తూ ఆరోగ్యవంతమైన జీవనస్థితికి యోగా ఒక మంచి సాధనం అని తెలియజేశారు. యోగా భారతీయ సంస్కృతి నుండి వచ్చిన గొప్ప వరం అని, ఇది శరీరానికి ఆరోగ్యాన్ని, మనసుకు శాంతిని, ఆత్మకు శుద్ధిని ఇస్తుందని దీనివల్ల శరీర దృఢత్వం, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి తోడ్పడుతుందని, చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ యోగ చేయవచ్చునని ముఖ్యంగా విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా మంచి సాధనంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు యోగాసనాలు సాధన చేశారు. తదనంతరం జరిగిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కళాశాల అధ్యాపక బృందం పీజీ, బి.ఎడ్, ఐసెట్, లా సెట్ మొదలైన ప్రవేశ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ, పూర్వ విద్యార్థుల మండలి అధ్యక్షుడు కొండెల మారుతి, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, రజిత, శేఖర్, దుర్గం కృష్ణ, బోధనేతర సిబ్బంది రాజు, సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తూరులో హనుమాన్ జయంతి వేడుకలు

## హాజరైన ఎర్రవెల్లి నాగరాజు చారి,ఇందూరి శ్రీనివాస్

బజరంగ్ దళ్,నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మే 12 షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీ మారుతి హనుమాన్ ఆలయంలో బజరంగ్ దళ్, నాగరాజ్ శర్మ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయ స్వామికి వేద పండితులు తమలపాకులతో ప్రత్యేక అర్చనలు,స్వామి వారికి ఉదయం విశేష అభిషేక పూజలతోపాటు పంచకుండాత్మక హనుమాత్ కవచహవనం పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎర్రవెల్లి నాగరాజు చారి,ఇందూరి శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ సభ్యులు శివకుమార్ చారి,శేఖర్ గౌడ్,నరేష్ చారి,మురళి గౌడ్,హర్ష,చందు,బండి సుమన్,శివ,సందీప్ సింగ్,నాయకులు బాలకృష్ణ, సుమన్,రామకృష్ణ,చందు, శ్రీనివాస్ రెడ్డి,శ్రీ వాస్తవ, తదితరులు పాల్గొన్నారు.

## : భద్రాచలంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12,( నేటి శుభోదయ),భద్రాచలం, వెంకటేశ్వర కాలనీలోని శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విశేష పూజల ఘనంగా జరిగాయి. ప్రధాన కార్యక్రమాలు హనుమాన్ జయంతి ని పురస్కరించుకుని స్వామి వారికి విశేషంగా ఆకు పూజ నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం: లోక కల్యాణం కోసం శ్రీ సీతారాముల కల్యాణాన్ని శాస్త్రోక్తంగా, కనుల పండువగా నిర్వహించారు.అన్న ప్రసాద వితరణ: కల్యాణం అనంతరం విచ్చేసిన భక్తులందరికీ భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.భక్తుల సందడి: ఈ వేడుకను తిలకించడానికి భద్రాచలం పరిసర ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులంతా స్వామివారి కల్యాణాన్ని తిలకించి, తీర్థ ప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు.ముఖ్య అతిథులు మరియు పాల్గొన్న వారు:అన్న ప్రసాద వితరణ దాత: బోగాల శ్రీనివాస



రెడ్డి దంపతులు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు. వారిలో ముఖ్యులు:భోగాల శ్రీనివాస రెడ్డి, విష్ణుమొలకల రామ్ ప్రసాద్, రేపాక రాంబాబు, రేపాక రవికిరణ్,రేపాక సతీష్,పునేం కృష్ణ గారు సర్పంచ్, వెంకటేశ్వర్లు తాసిల్దార్పుల్లయ్య ఆర్టీవో, తాండ్ర నరసింహారావు,అన్నెం రామిరెడ్డి, రాసమళ్ల రాము,పద్మ, వసంతల రాజేశ్వరి, తుమ్మల రాణి, వీరితో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్త సమాజం మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
బుధవారం - 13 -మే - 2026

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు.



ఏన్కూర్, నేటి శుభోదయ::హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఏన్కూరు మండల వ్యాప్తంగా పలు ఆంజనేయస్వామి ఆలయం శోభాయమానంగా తీర్చిదిద్దారు. పలు ఆలయాల్లో రామ నామస్మరణం తో మారు మ్రోగింది. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు వేదపండితులు నిర్వహించారు. మహా అలంకరణ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం మహా మంగళ హారతి అనంతరం తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. పలు ఆంజనేయ స్వామి ఆలయాలలో భక్తులు వేలాది గా వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆంజనేయ స్వామి ఆలయాలని భక్తులతో కిటకిటలాడిపోయింది.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలి

## హౌసింగ్ పీడీకి ఏపూరు గ్రామ బాధితుల వినతి



మహబూబాబాద్/శుభోదయ : జిల్లా లోని గూడూరు మండలం ఏపూరు గ్రామానికి చెందిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారులు జిల్లా హౌసింగ్ పీడీ పురుషోత్తంను కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ఏపూరు గ్రామానికి 25 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు అప్పులు చేసి ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసుకున్నప్పటికీ, గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు పూర్తిచేసుకుని సంవత్సరం దాటినా ఇప్పటికీ బిల్లులు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య వైఖరి కారణంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అన్యాయానికి గురవుతున్నారని ఆరోపించారు. తమకు రావాల్సిన బిల్లులను వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని హౌసింగ్ పీడీని బాధితులు కోరారు. ఈ వినతిపత్రం అందజేసిన వారిలో బానోతు రామన్న నాయక్, భూక్యా బిక్కు నాయక్, బానోత్ చందా, ధరావత్ లచ్చు, జాటోత్ సతీష్, వాంకుడోత్ వద్య, బోడ నరేష్ రావూజ్య, బానోత్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలు



షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో గూడూరు గ్రామంలో మంగళవారం అభయ ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు గూడూరు గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారికి విశేష అభిషేక పూజలతో పాటు పంచకుండాత్మక హనుమత్ కవచ హవనం, ప్రత్యేక నిర్వహించారు. పాలాభిషేకం, కుంభాభిషేకం, నిర్వహించారు..ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున శర్మ క్షేత్రానికి చెందిన ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు గ్రామంలో హనుమాన్ దేవాలయంలో గ్రామ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా వాడు మెంబర్లు చేగుర్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పద్మారావు గూడూరు మాజీ సర్పంచ్ బేగరి సత్తయ్య వార్డ్ మెంబర్లు పెండ్లిమడుగు అరవింద్ గౌడ్ గట్టు లక్ష్మి చంద్రయ్య గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భద్రాచలం ఆలయంలో భక్తుల సందడి...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 12,( నేటి శుభోదయ ),హనుమాన్ జయంతి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భద్రాచలంలో భక్తుల రద్దీ నెలకొంది. ఆలయ పరిసరాల్లో హనుమాన్ స్వాముల వేషధారణలో చిన్నారులు, భక్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయాన్ని మార్మోగించారు. ప్రత్యేక పూజలు, దర్శనాలతో ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుంటున్నారు. దేవస్థానం అధికారులు, భక్తులు, హనుమాన్ భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేడుకగా బాజీ జన్మదినం



ఖమ్మం కల్చరల్, నేటి శుభోదయ : గోల్డెన్ స్టార్ వరల్డ్ రికార్డ్స్ అవార్డుల ఫోరం దక్షిణ భారత సమన్వయకర్త,గాయకుడు సయ్యద్ బాజీ జన్మదిన వేడుక ఘనంగా జరిగింది. ఆదివారం ఖమ్మంలోని ఒక రియల్ ఎస్టేట్ సైట్ లో ఈ కార్యక్రమం కళాకారులు,వివిధ కళా సంస్థల బాధ్యుల సమక్షంలో ఉత్సాహంగా జరిగింది. గోల్డెన్ స్టార్ అవార్డుల ఫోరం ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త పద్దు వెంకట్,తెలంగాణ ముఖ్య సమన్వయకర్త వంజా మాలతినాయుడు,గాయకులు పురుషోత్తమరావు,పున్నయ్య,ముడుంబై లక్ష్మీనారాయణ, భౌమిక్ సాయి,వెంకటకుమార్,వెంకీ,లక్కీ స్వరూప, వసంత్,ఖాశీం,కుటుంబరావు,రవీంద్రఫణి తదితరులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా మొగిలి గుణకర్ వ్యవహరించారు.

## ఖరీఫ్ సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి చేయాలి :

# ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నకిలీ విత్తనాలు, ఎరువుల నియంత్రణకు శాఖల సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ

ఏఈవోలు క్షేత్ర స్థాయిలో వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలి

పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీని ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు వ్యవసాయ, ఉద్యానవన శాఖలు కలిసి పనిచేయాలి

నకిలీ విత్తనాలపై సమాచారం కోసం జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి

వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ : ఖరీఫ్ సాగు సీజన్‌కు ముందే రైతు రిజిస్ట్రీ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, రవాణా శాఖ, సీడ్ కార్పొరేషన్, పోలీసు శాఖలు



పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టాలని ఆదేశించారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విత్తన గోదాములు, సీడ్ షాపులపై నిరంతరం తనిఖీలు నిర్వహించి విత్తనాల నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ పొందిన విత్తన షాపుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. కొంతమంది వ్యక్తులు గ్రామాల్లో తిరుగుతూ రైతులను మభ్యపెట్టి నకిలీ విత్తనాలను విక్రయించే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి మోసాలను అరికట్టేందుకు రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు వేదిక సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ లు) పాల్గొని గ్రామ స్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు చేపట్టిన చర్యల అనంతరం క్రమం తప్పకుండా మీడియా సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. నకిలీ విత్తనాలపై సమాచారం అందించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక ఫోన్ నంబర్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు. రైతులను అప్రమత్తం చేయడంలో అవగాహన కార్యక్రమాలు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఏఈవోలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వంద శాతం క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు రిజిస్ట్రీని నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి ఏఈవో రోజుకు 20 రైతు రిజిస్ట్రీలు, ప్రతి ఎంఏవో 30 రైతు రిజిస్ట్రీలు పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో విలీనమైన గ్రామాల్లో రైతు రిజిస్ట్రీ ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సాగు ప్రారంభానికి ముందే రైతు రిజిస్ట్రీ పూర్తి కావాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతు రిజిస్ట్రీ ఆధారంగానే అవసరమైన విత్తనాలు, ఎరువుల సరఫరా నిర్వహించబడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, వ్యవసాయ, పోలీస్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో ఆధ్యాత్మిక వైభవం

# నేడు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

# హాజరుకానున్న మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ : ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60వ డివిజన్ రామన్నపేట ఆధ్యాత్మిక శోభతో పునీతమైంది. శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రతి ఇంటి నుంచి మహిళలు జల బిందెలతో తరలివచ్చి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. పాలాభిషేకాలు, నదీ స్నానాలు, గ్రామ ఊరేగింపుతో డివిజన్ అంతా భక్తిపారవశ్యంలో మునిగిపోయింది. నేడు పుణ్యఘట్టం బుధవారం ఉదయం 9 గంటల 24 నిమిషాలకు వృషభ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున పెద్దమ్మ తల్లి, పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల విగ్రహ ప్రతిష్ఠాపన కన్నులపండువగా జరగనుంది. ఈ చారిత్రక వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. యంత్రస్థాపన, ప్రాణప్రతిష్ఠాపన అనంతరం భక్తులందరికీ మహా అన్నదానం ఏర్పాటు చేశారు.

## తమిళనాడు అన్నామలై యూనివర్సిటీ నుండి డాక్టరేట్

## పట్టా అందుకున్న ఖమ్మం వాసి కొదమసింహం

## శ్రీనివాసాచార్యులు (అసిస్టెంట్ ప్రొఫెసర్)





ఖమ్మం, నేటి శుభోదయ :ఖమ్మం గ్రేయిన్ మార్కెట్ రోడ్ గుట్టల బజార్ కు చెందిన కొదమసింహం శ్రీనివాసాచార్యులు హైదరాబాద్ శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు . డాక్టర్ పి. సెల్వమణి పర్యవేక్షణలో "ఇంపాక్ట్ ఆఫ్ బిహేవియర్ బైసెస్ ఆన్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ డెసిషన్స్ విత్ రిఫరెన్స్ టూ బి ఎఫ్ ఎస్ ఐ సెక్టార్ ఇన్ తెలంగాణ " అనే అంశం పైన పరిశోధన పూర్తి చేసిన సందర్భంగా తమిళనాడు లోని అన్నామలై యూనివర్సిటీ నుండి పీహెచ్డ్ డాక్టరేట్ పట్టాను ప్రధానం చేశారు . ఈ సందర్భంగా ఆయనను పలువురు అధ్యాపకులు , పరిశోధక విద్యార్థులు అభినందించారు .

## ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో

## అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మే 12 నేటి శుభోదయ : నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డా.నాగ మోహన్ రావు,డిప్యూటీ సూపరిండెంట్ డా.రవికిరణ్,ఎంసిహెచ్ విభాగం డిప్యూటీ సూపరిండెంట్ డా.శ్రీకాంత్,డా.హరీష్ స్వామి,డా.రాజేందర్,గ్రేడ్-1 నర్సింగ్ సూపరిండెంట్ చంద్రకళ,సిబ్బంది,నర్సులు,ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ సిబ్బంది జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించి,ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలను స్మరించుకున్నారు. అనంతరం నర్సింగ్ ప్రతిజ్ఞను అందరూ కలిసి స్వీకరించారు. సూపరింటెండెంట్ డా.నాగ మోహన్ రావు మాట్లాడుతూ....ప్రభుత్వ జనరల్ హాస్పిటల్,ఎంసిహెచ్ బ్లాక్‌లో నర్సింగ్ సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన నర్సుల సేవలు మరువలేనివని కొనియాడారు. రోగుల పట్ల కరుణ,సేవాభావం,అంకితభావంతో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బంది వైద్య రంగానికి వెన్నెముకలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది సేవలను గుర్తిస్తూ అభినందనలు తెలియజేశారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా

# ప్రజ్ఞాపూర్ లో అన్నదాన కార్యక్రమం

అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు

ప్రజ్ఞాపూర్ రజక సంఘం అధ్యక్షులు మెతుకు నర్సింలు



గజ్వేల్ 12 మే 2026 : నేటి శుభోదయ : హనుమాన్ జయంతి సందర్భంగా సిద్ధిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో మంగళవారం ప్రజ్ఞాపూర్ రజక సంఘం అధ్యక్షులు మెతుకు (టెంట్) నర్సింలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు, హనుమాన్ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని, కోరుకుంటూ హనుమాన్ స్వామిని ప్రత్యేకంగా పూజించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మానవ సేవే మాధవ సేవ అని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

# తల్లిదండ్రులు మీ పిల్లలు జాగ్రత్త?

ఖమ్మం, నేటి శుభోదయ : పాఠశాలలకు కళాశాలలకు వేసవి సెలవులు కావడంతో పిల్లలు తల్లిదండ్రులకు చెప్పకుండా తమ స్నేహితులతో కలిసి బంధువులతో కలిసి చెరువుల్లో కాలువల్లో ఈత కొడదామని వెళ్లి ప్రమాదాలు మరణిస్తున్న సంఘటనలు ఇటీవల కాలంలో ఎక్కువ అవుతున్నాయి. ఈత రాకుండా ఈత తెలియకుండా దిగి పైకి రాలేక ఊపిరాడక చనిపోయిన సంఘటనలు అనేకం. పిల్లలు తల్లిదండ్రులకు పుత్ర శోకాన్ని మిగులుచుతున్నారు. వాతావరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వారు ఎక్కువ బయట తిరగకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది. వారు పిల్లలు వడదెబ్బకు తో పాటు ఇతర జ్వరాలు రెసిస్టెంట్ పవర్ తగ్గిపోయే ప్రమాదం లేకపోలేదు. వయసు పిల్లలకు టూ వీలర్స్ నడపకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంది. వారు ప్రమాదాల బారిన పడటమే గాక డ్రైవింగ్ వల్ల ఇతరులకు ఆటంకం కలిగించే అవకాశం ఉంది. అంతే కాకుండా సెలవులు వల్ల సెల్ఫోన్లకు బానిసలు కాకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. సెల్ ఫోన్ ను అదేపనిగా గంట కొద్ది చూస్తే మెదడుకు కళ్ళకు అన్ని ఆరోగ్య సమస్యలు మనమే ప్రమాదం ఉంది. పిల్లలను క్రీడారంగంపై ఆసక్తి కలిగే విధంగా మీ కాక యోగ మెడిటేషన్ తో పాటు మానసిక వికాసాన్ని కలిగించే జెండా నాలెడ్జ్ మ్యాథమెటిక్స్ ఇటువంటి వాటిపై దృష్టి సారించేలాగా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి. ఎప్పటికప్పుడు పిల్లలపై పర్యవేక్షణ చేస్తూ ప్రమాదాలు వారిని రక్షించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉంది. ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడకుండా ఆరోగ్యాన్ని పాడు చేసుకోకుండా చూటాల్సిన బాధ్యత కూడా ఉంది.

# ఏ వయసులో ముచ్చట ఆ వయసులోనే

ఈడు జోడు సరైనప్పుడే వివాహం చేసుకోవాలి

ఖమ్మం, నేటి శుభోదయ : బెండకాయ ముదిరిన బ్రహ్మచారి ముదిరిన పనికిరానట్లు ఆనాటి సామెతలు ఈనాటి కాలానికి ఉపయోగపడు తున్నాయి. నేటి యువతీ యువకులు పెళ్లిపై ఆసక్తి చూపకుండా కాలయాపన చేసి వయసు మీరును తర్వాత సంబంధాల కోసం వెతుకుతుంటే వారికి సరైన వయసు వారు దొరకటం ఇద్దరు ఇరువురికి కష్టమవుతుంది. ఒకవేళ లేట్ వయసులో మ్యారేజ్ చేసుకున్న పిల్లలు కొట్టే విషయంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు. కొందరు యువతీ యువకులు మంచి పొజిషన్లో జాబులు నిర్వహిస్తున్న ఆస్తిపాసులు అన్నీ ఉండి కూడా కాలయాపన చేస్తూ వివాహం పై ఆసక్తి చూపట్లేదు. ఒకవేళ విగ్రహం పై ఆసక్తి చూపిన వారి వయసుకు తగ్గ వాళ్ళు దొరకటం లేదు. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో తెలియటం లేదు. సంపాదనలో పడి తల్లిదండ్రులకు బాధ్య లుక్ కూడా నిర్వహించడం వల్ల వారి వయసు గుర్తు రాకపోవడం చేసుకున్నామని సరికి అబ్బాయిలు దొరకటం లేదు అమ్మాయిలకి అబ్బాయిలు దొరకడం లేదు అబ్బాయిలకి అమ్మాయిలు దొరకడం లేదు. మంచి పొజిషన్లో ఉన్న అబ్బాయికి ఇద్దామన్న వయసు తేడా వల్ల అమ్మాయిల తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారు. యువతీ యువకులు ఇకనైనా అన్ని సక్రమంగా ఉన్నప్పుడే వివాహాలు చేసుకుంటే మంచిది. ఆలస్య వివాహాలు పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. కావున వివాహ వయస్సు పరిమితి మించక ముందే చేసుకుంటే అది మీకు ఇటు మీ తల్లిదండ్రులకు సంతోషాన్ని కలిగించిన వారవుతారు. పెద్దలు మంచి కోరే చెబుతారు కావున పెద్దల మాట చద్ది మూట భావించి పిల్లలు తల్లిదండ్రుల మాటలకు గౌరవాన్ని ఇచ్చి ముందుకు సాగిపోతే వారికి మంచిది . మీకు మంచిది. ఇది అనుభవ పూర్వకంగా పెద్దలు చెప్పిన మాట. కొంత యువత యువకులు తమకు ఎదురైన అనుభవాలను కూడా వారి ఎదుర్కొన్న కష్టాలను కూడా విచీకరించినట్లు కొందరు చెప్పారు. కావున ఏ ఈడులో ముచ్చట ఆ ఈడులో జరగాలని నానుడిని అర్థం చేసుకొని ముందుకు సాగిపోయి వివాహాలు చేసుకోవాలని అనుభవజ్ఞులైన వారు చెబుతున్నారు.

## పేదల అండగా కాంగ్రెస్ ప్రభుత్వం -- ఎమ్మెల్యే శంకర్



కేశంపేట,నేటి శుభోదయ : కేశంపేట మండలానికి చెందిన పలు గ్రామాల పేద మరియు నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అందజేశారు. మండల అధ్యక్షులు అనుమగల్ల రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం రూ.4 లక్షల 57 వేల 500 విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలవుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందన్నారు. ముఖ్యంగా వైద్య చికిత్సల కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ నిధి పెద్ద ఊరటనిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, నిర్ధవెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్, బోదునంపల్లి సర్పంచ్ నగేష్, రావుల పెంటయ్య, మంగలి శంకరయ్య, చాకలి నర్సింహతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.